# విషయసూచిక


| క్ర.సం. | పాఠం | ప్రక్రియ | ఇతివృత్తం | కవి / రచయిత | మాసం | పుట |
|---|---|---|---|---|---|---|
| 1. | అక్షరం | వచన కవిత | చదువు విశిష్టత | రావినూతల ప్రేమకిశోర్ | జూన్ | 1 |
| 2. | మాయాకంబళి | జానపదకథ | మానవ స్వభావం | కలువకొలను సదానంద | జులై | 12 |
| 3. | చిన్నిశిశువు | పదకవిత | శైశవ వర్ణన | తాళ్ళపాక అన్నమయ్య | ఆగస్టు | 22 |
| 4. | మఱ్ఱిచెట్టు | స్వగతం/ స్కెచ్ | సహానుభూతి | త్రిపురనేని గోపిచంద్ | సెప్టెంబర్ | 32 |
| 5 | పద్య పరిమళం | శతకం | నైతికవిలువలు | శతక కవులు | అక్టోబర్ | 46 |
| 6 | మన విశిష్ట ఉత్సవాలు (ఉపవాచకం)<br>1. సిరిమానోత్సవం<br>2. గుణదల మేరీమాత ఉత్సవం<br>3. కోటప్పకొండ ప్రభల తిరునాళ్ళు<br>4. రొట్టెల పండుగ<br>5. అహోబిలం పార్వేట ఉత్సవం<br>6. లేపాక్షి ఉత్సవాలు | వ్యాసం | సంస్కృతి – సంప్రదాయాలు | రచయితల బృందం | <br><br>జూన్<br>జులై<br>ఆగస్టు<br>ఆగస్టు<br>సెప్టెంబరు<br>అక్టోబరు | 60 |


**సంస్కృతం కాంపోజిట్‌కోర్సుగా చదివేవారు ఉపవాచకం మినహా అన్ని పాఠ్యాంశాలను చదవాలి.**

**★ నక్షత్రం గుర్తుఉన్న పద్యాలను విద్యార్థులు కంఠస్థం చేయాలి.**



www.apteachers.in

## ఈ పాఠ్య పుస్తకం ద్వారా విద్యార్థులు సాధించాల్సిన అభ్యసన ఫలితాలు

### I. అవగాహన - ప్రతిస్పందన (వినడం మాట్లాడటం - చదవడం, రాయడం)

★ విని చదివి తెలుసుకున్న రచనలు, సంఘటనల వంటి అంశాలపైన అవగాహనతో అభిప్రాయాలు వ్యక్తీకరించడం.

★ ఉపన్యాసాలు, వార్తలు విని అర్థం చేసుకోవడం, ప్రతిస్పందించడం.

★ విభిన్న భాషలు, కట్టుబాట్లు, ఆచారవ్యవహారాలకు సంబంధించిన వ్యత్యాసాలను గురించి మాట్లాడగలగడం, ఆసక్తిని, అభిరుచిని పెంచుకోవడం.

★ పద్యం, వచనం, గేయం మొదలైన సాహితీప్రక్రియలను శైలీభేదంతో అవగాహనతో చదవడం

★ వ్యాసరూప అంశాలను, లేఖలను చదివి అర్థంచేసుకోవడం.

★ చదివిన అంశాల్లోని కీలకాంశాలు గుర్తించడం, రాయడం, శీర్షికలు సూచించడం, విశ్లేషించడం, అభిప్రాయాలు చెప్పడం.

### II. వ్యక్తీకరణ - సృజనాత్మకత (స్వీయరచన - సృజనాత్మకత - ప్రశంస)

★ తాము అర్థం చేసుకున్న విషయాలను, తెలిసిన విషయాలను స్పష్టంగా లిఖిత రూపంలో రాయగలగడం.

★ పాఠాలనుండి సూచిత అంశాలకు సారాంశాలు, భావాలు రాయడం.

★ విరామచిహ్నాలను పాటిస్తూ, సరైన పదజాలాన్ని ఉపయోగిస్తూ దోషరహితంగా రాయగలగడం.

★ తాను చదివిన, విన్న, అనుభవంలో ఉన్న, చూసిన అంశాలను వర్ణించి చెప్పడం, బొమ్మలుగీయడం.

★ వివిధ భాషా ప్రక్రియలను మార్చగలగడం, సంభాషణలు, నాటకీకరణం చేయడం.

★ ఆత్మకథ, డైరీ వంటి వివిధ వ్యవహారరూపాలు రాయడం.

★ భాషా ప్రయోగాలలోని సూక్ష్మాంశాలను, భాషానిర్మాణాలను, శైలిని గమనిస్తూ వాటిని ప్రశంసించడం.

★ తరగతిలోని బాలురు, బాలికలు, ప్రత్యేకావసరాల పిల్లలు అందరు సమానమని గుర్తించి, వారు చేసిన మంచి పనులను ప్రశంసించడం.

### III. భాషాంశాలు (పదజాలం - వ్యాకరణాంశాలు)

★ నిఘంటువును ఉపయోగిస్తూ అర్థాలు, పర్యాయపదాలు వంటివి స్వీయ అధ్యయనం చేయడం

★ ప్రకృతి వికృతులు, జాతీయాలు, సామెతలు గుర్తించడం. అవగాహన చేసుకొని, కొత్త పదాలను సొంతవాక్యాల్లో ఉపయోగించడం.

★ వ్యాకరణాంశాలపట్ల అవగాహన పెంచుకోవడం. (అక్షరమాల - విభాగాలు, భాషాభాగాలు, పారిభాషిక పదవిజ్ఞానం, విభక్తులు, సంధులు, సమాసాలు, వాక్యభేదాలు)

★ వ్యాకరణ నియమాలను స్పష్టంగా గుర్తించగలగడం. సందర్భానుసారంగా వ్యాకరణ దోషాలు లేకుండా రాయడం.



www.apteachers.in

# 1 అక్షరం

U8R9V2

## వినడం - ఆలోచించి మాట్లాడడం



1. చిత్రంలో ఎవరెవరున్నారు ?
2. తల్లి ఏం చేస్తోంది?
3. పిల్లలు ఏం చేస్తున్నారు?

**ఉద్దేశం:** అక్షరజ్ఞానం అందించిన ఆదిగురువు అమ్మ. ఆమెను గౌరవిస్తూ, అక్షరం యొక్క గొప్పతనాన్ని తెలియజేయడమే ఈ పాఠం ఉద్దేశం

### కవి పరిచయం



## రావినూతల ప్రేమకిషోర్

**(01.08.1965 - 07.10.2019)**

రావినూతల ప్రేమకిషోర్ ప్రకాశం జిల్లాలోని కొండపి గ్రామంలో జన్మించారు. వీరి తల్లిదండ్రులు మరియమ్మ, అంకయ్యలు. శ్రమవద్గీత, అజమాయిషీ, నిశి, రెక్కల పుడమి, ఇంకుచుక్క, నిశ్శబ్ద గాయం, టామి, కల్లం దిబ్బ మొదలైన రచనలు చేశారు. వీరు రాసి నటించిన అనేక నాటికలకు రాష్ట్ర, రాష్ట్రేతర ప్రదేశాలలో ఉత్తమ అవార్డులు, ప్రశంసలు లభించాయి. ఈ పాఠ్యాంశం 'నలుగురమవుదాం' అనే కవితా సంపుటిలోనిది.



www.apteachers.in

## అక్షరం




నా గుండె గవాక్షాల్లోనే కాదు
మూసిన నా కనురెప్పలపై కూడా
అక్షరాలు కవాతు చేస్తుంటాయ్
నిరంతరం నిద్రాభంగం చేస్తుంటాయ్

కలలు రాలని రాత్రి
అక్షరాలంటని తావు
నా కంటికి, ఒంటికి లేవుగా...
ఎంతైనా
పంతులమ్మగారి బుజ్జోణ్ణి
ఆ మాత్రం అక్షరానుబంధం ఉండదా...!?
నిద్ర పోయేటప్పుడు
అమ్మ అచ్చరాల కంబళి కప్పిందేమో.



చిన్నప్పుడు అన్నప్రాసననాడు
తలావొకటి నా చుట్టూరేసి
పట్టుకోమన్నప్పుడు
ఎర్రగా బాగుందని పెన్ను పట్టుకుంటే
అమ్మ అక్కున చేర్చుకుని
కలంపట్టిన బిడ్డ ఇలను దున్నుతాడని
ఆనందంతో
ఒళ్ళంతా ముద్దుల్తో నింపిందట

అమ్మ ముద్దులో
అక్షరాల ముద్దర్లున్నట్టుంది
ఒంటినిండా అచ్చరాల సుద్దలే...
ఇప్పుడు
ప్రతి అక్షరంలోనూ అమ్మే కన్పిస్తుంది
నన్నే అక్షరాల పుట్టని చేసిన
అమ్మకు అక్షరాన్నివ్వడం మినహా
మరేమివ్వగలను?

బాల్యంలో మనకు అమ్మ ఎన్నో సేవలు చేసింది కదా! ఇప్పుడు మీరు అమ్మకు ఎలాంటి సేవలు చేయగలరో చర్చించండి?



www.apteachers.in

## సారాంశం

(కవి అక్షరాలతో తనకున్న అనుబంధాన్ని గురించి ఇలా చెబుతున్నాడు.)

నేను బాగా చదువుకుని ఈ ప్రపంచాన్ని మరింత మెరుగుపరచాలన్న అమ్మ ఆశ నా గుండె చప్పుడయింది. ఇప్పుడు నాకు కళ్ళు మూసినా తెరచినా అక్షరాలే కనిపిస్తుంటాయి. నేను బాగా చదివి గొప్ప ప్రయోజకుడిని కావాలనే అమ్మ కోరిక నన్ను నిద్రపోనివ్వడం లేదు. అమ్మ ఆశలు నన్ను ఒళ్లంతా కళ్లు చేసుకుని శ్రద్ధగా చదువుకునేలా చేశాయి. అందుకే ఆ అక్షరాలు కలలో కూడా నన్ను వదిలి పెట్టడం లేదు.

మా అమ్మే నా పంతులమ్మ. నేను ఆమెకు బుజ్జోడిని. కాబట్టి పడుకునేటప్పుడు కూడా నాకు అక్షరాలను నూరిపోసింది. అందుకేనేమో చదువుపట్ల నాకు ఆసక్తి పెరిగింది.

అన్నప్రాశన రోజు నా ముందు పెట్టిన అన్ని వస్తువుల్ని వదిలేశాను. ఎర్రని కలాన్ని పట్టుకున్నాను. కలం పట్టిన నేను లోకానికి మేలు చేస్తానని ఆనందంతో అమ్మ మురిసిపోయింది. అమ్మ మాటల్లోనే కాదు ముద్దుల్లోను అక్షరాల గుర్తులు ఉన్నాయి. అందుకే నేను అమ్మను ప్రేమించినంతగా అక్షరాన్ని ప్రేమిస్తాను. అమ్మ కోసం బాగా చదువుకుని అమ్మ కోరిక తీరుస్తాను. అమ్మను గుర్తు చేసుకొంటూ అమ్మ ప్రేమను తెలిపే అక్షరంగా మారుతాను.



## ఇవి చేయండి

**ఉపాధ్యాయుడు చెప్పిన కింది పదాలను (ఉక్తలేఖనం) రాయండి.**

గవాక్షం - కవాతు - నిద్రాభంగం - కంబళి - అన్నప్రాసన - అక్షరాలు - దున్నుతాడు

## అవగాహన - ప్రతిస్పందన

1. ఈ వచనకవితను భావయుక్తంగా చదవండి.
2. మీరు తల్లిదగ్గర ఏమి నేర్చుకున్నారు?
3. మీ చిన్నప్పటి అనుభవాలను తెల్పండి.



www.apteachers.in

4. **కింది దేశభక్తి గేయాన్ని ఆలపించండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.**



జయము జయము భరతమాత జయము నీకు జగన్మాత
ఈ జగాన సాటి ఎవ్వరే ఓ యమ్మ నీకు

గంగ యమున గోదారీ సింధు కృష్ణ కావేరీ
బ్రహ్మపుత్ర తుంగభద్ర తపతీ నర్మద పెన్నా
పొంగి పొరలె తరంగాలు నీ మెడలో హారాలు
జీవనదుల కన్నతల్లివే ఓయమ్మ నీవు ॥ జయము జయము ॥

హిమ వింధ్యా పర్వతాలు దేవతలకు నిలయాలు
దట్టమైన అరణ్యాలు మహామునుల స్థావరాలు
పసిడి పంట క్షేత్రాలు పంచలోహ ఖనిజాలు
నిజముగ నువు రత్న గర్భవే ఓయమ్మ నీవు ॥ జయము జయము ॥

లోకమంత చీకటిలో తల్లడిల్లుతున్నప్పుడు
నాగరికత లేక నరులు పామరులై ఉన్నప్పుడు
వేదాలను వెతికితెచ్చి జ్ఞాన భిక్ష పెట్టినావు
నిజముగ నీవు జగద్గురువువే ఓయమ్మ నీవు ॥ జయము జయము ॥

**ప్రశ్నలు**

అ) మన జీవనదులు ఏవి?

ఆ) మహామునుల స్థావరాలు ఏవి?

ఇ) ఎవరికి జయము పలకాలి?

ఈ) పై గేయం ఆధారంగా ప్రశ్నలు తయారుచేయండి?



## వ్యక్తీకరణ - సృజనాత్మకత

**అ) కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులు రాయండి.**

1. అక్షరాలు ఎక్కడ కవాతు చేస్తాయని కవి అన్నాడు?
2. అన్నప్రాసన నాడు జరిగిన సంఘటన గురించి రాయండి?

**ఆ) కింది ప్రశ్నలకు 8 నుంచి 10 వాక్యాలలో జవాబులు రాయండి.**

1. 'అక్షరం' గేయం సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి.
2. జీవితంలో చదువు విలువ ఎంత ముఖ్యమో తెల్పండి.
3. అమ్మప్రేమ గురించి మీ మాటల్లో రాయండి.



www.apteachers.in



## భాషాంశాలు

**అ) కింది పదాలకు అర్థాలను జతపరచండి.**



| | | | |
|---|---|---|---|
| 1. | గవాక్షం | (      ) | అ) నేల |
| 2. | తావు | (      ) | ఆ) హృదయం |
| 3. | గుండె | (      ) | ఇ) కిటికీ |
| 4. | ఇల | (      ) | ఈ) స్థానం |

**ఆ) కింద ఇచ్చిన పదాలకు సమానార్థకపదాలు(పర్యాయపదాలు) వాక్యాలలో గుర్తించి రాయండి.**



1. శరీర శుభ్రతను పాటించాలి. తనువును ఆరోగ్యంగా ఉంచుకోవాలి.

   కాయం: ..................................................

2. నేత్రాలను సురక్షితంగా ఉంచుకోవాలి. నయనాలు లేనిదే లోకాన్ని చూడలేము.

   కన్ను: ..............................................................

3. అమ్మను మించిన దైవం లేదు. మాతను పూజించాలి

   తల్లి: ..............................................................

**ఇ) కింది పదాలలో ప్రకృతి వికృతులను గుర్తించి రాయండి.**

నిదుర, అమ్మ, రాత్రి, ముద్దర, అంబ, అక్కరము, నిద్ర, రాతిరి, అక్షరము, ముద్ర

| | ప్రకృతి | వికృతి |
|---|---|---|
| 1 | .............................. | .............................. |
| 2 | .............................. | .............................. |
| 3 | .............................. | .............................. |
| 4 | .............................. | .............................. |
| 5 | .............................. | .............................. |



www.apteachers.in

**ఈ) కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**



1. నేను తల్లిదండ్రులను ..............................
   ఎల్లప్పుడూ గౌరవిస్తాను, కొంచెం గౌరవిస్తాను
2. నేను కష్టపడి ..............................
   చదువుతాను, చదవను
3. చేతులు శుభ్రంగా ..............................
   కడుగుతాను, కడగను
4. మంచి వాళ్ళతో స్నేహం ..............................
   చేస్తాను, చేయను.

**ఉ) కింది పదాలకు సొంత వాక్యాలు రాయండి.**



ఉదా: అక్షరాలు

మన జీవితానికి అక్షరాలు మార్గదర్శకాలు

1. నిరంతరం ....................................
2. అనుబంధం ....................................
3. కంబళి ....................................
4. నిద్రాభంగం ....................................
5. అక్కునచేర్చుకొను ....................................

**ఊ) కింది వాక్యాలు ఆధారంగా మన బంధుత్వాలను గళ్ళలో నింపండి.**

**అడ్డం**

1. తల్లికి ఇంకొక పేరు (2)
2. తల్లిగారి చెల్లిని ఏమని పిలుస్తారు. (3)
3. తల్లిగారి అక్కను ఏమని పిలుస్తారు. (3)

**నిలువు**

1. తల్లిగారి తల్లిని ఏమని పిలుస్తారు. (3)
2. తండ్రిగారి తల్లిని ఏమని పిలుస్తారు. (3)
3. తండ్రిగారి అక్క/చెల్లిని ఏమని పిలుస్తారు (తిరగబడింది) (3)

| | | | | |
|---|---|---|---|---|
| 1 | | ● | 2 | ● |
| | ● | 2 | | |
| | ● | ● | | |
| ● | ● | ● | ● | 3 |
| ● | 3 | | | ● |



www.apteachers.in

## వ్యాకరణాంశాలు

### పూర్వ పదం - పర పదం

**అ) కింది వాక్యాలను గమనించండి. గీతగీసిన పదాలను విడదీయండి.**



1. దేశమును ప్రేమించుమన్నా మంచి యన్నది పెంచుమన్నా.
2. భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నుల పండువగా జరుగుతుంది.
3. చదువు నేర్పే గురువులకిదే మా వందనం.
4. శ్రీశైల మల్లన్న కోరిన కోర్కెలు తీర్చే దైవం.
5. సింహాద్రి అప్పన్న నమ్మిన భక్తులకు కొండంత అండ.

ఉదా: రామయ్య = రామ + అయ్య

1. ప్రేమించుమన్న = ________________ + ________________
2. పెంచుమన్న = ________________ + ________________
3. గురువులకిదే = ________________ + ________________
4. అప్పన్న = ________________ + ________________
5. మల్లన్న = ________________ + ________________

పై ఉదాహరణలను గమనించండి. వీటిలో స్వతంత్రమైన అర్థం కలిగిన రెండు శబ్దాలు ఉన్నట్లు గుర్తించారు కదా ! ఇలాస్వతంత్రమైన అర్థం కలిగిన మొదటి పదానికి **పూర్వపదం** అని పేరు. రెండవ పదానికి **పరపదం** అని పేరు.

### పూర్వ స్వరం - పర స్వరం

**ఆ) కింది వాక్యాలను గమనించండి. గీత గీసిన పదాలను విడదీయండి.**



1. దేశమంటే మనుషులోయ్ అని గురజాడ అన్నారు.
2. గాంధీజీ లేఖలు మనకందరికీ ఆదర్శం.
3. ప్రపంచమందు భారతీయులు చాలా దేశాల్లో ఉన్నారు.
4. అల్లూరి, టంగుటూరి వంటి వారంతా స్వాతంత్ర్య సమరయోధులు.
5. అమూల్యమైన పుస్తకాలకు నిలయం గ్రంథాలయం.

ఉదా: దేశమంటే = దేశము + అంటే



www.apteachers.in

పై ఉదాహరణలో పూర్వపదం చివరలోఉన్న 'ము' ను విడదీస్తే 'మ్ +ఉ '= 'ము'. ఇలా పూర్వపదం చివర ఉన్న 'ఉ' అనే అచ్చును **పూర్వస్వరం** అంటారు. పరపదమైన 'అంటే' అనే పదంలోని మొదటి అచ్చు 'అ'. దీనినే **పరస్వరం** అని అంటారు. అచ్చులను **స్వరాలు / ప్రాణాలు / నాదాలు** అని కూడా అంటారు.

కింది పదాలను గమనించండి. పూర్వ పర స్వరాలను గుర్తించి రాయండి.

| సంధిపదం | విడదీయడం | పూర్వస్వరం | పరస్వరం |
|---|---|---|---|
| మనకందరికి | ________ | ________ | ________ |
| ప్రపంచమందు | ________ | ________ | ________ |
| వారంతా | ________ | ________ | ________ |

## సంధి



### ఇ) కింది వాక్యాలను చదవండి

1. కృష్ణుడతడు మహాభారతానికి సూత్రధారి.
2. దుర్యోధనుడెక్కడ అంటూ భీముడు గర్జించాడు.
3. సీత పుట్టినింటికి మెట్టినింటికి పేరు తెచ్చింది.
4. చిన్నదైన ఉడుత రామునికి సాయం చేసింది.

### ఈ) గీత గీసిన పదాలను విడదీయండి. కలిసినప్పుడు జరుగుతున్న మార్పులను గమనించండి.

ఉదా : కృష్ణుడతడు = కృష్ణుడు + అతడు

1. దుర్యోధనుడెక్కడ = ________ + ________
2. పుట్టినింటికి = ________ + ________
3. మెట్టినింటికి = ________ + ________
4. చిన్నదైన = ________ + ________
5. చూసినవన్నీ = ________ + ________

పై ఉదాహరణలో పూర్వస్వరం (ఉ), పరస్వరం (అ) కలిశాయి. ఆ రెంటికి బదులుగా పరస్వరం ఒక్కటే వచ్చి ముందు ఉన్న హల్లుతో కలిసింది. దీనికే 'సంధి' అని పేరు.



www.apteachers.in

**ఉ) కింది పదాలను విడదీసి రాయండి**

ఉదా: అక్షరాలంటని = అక్షరాలు + అంటని

1. కప్పిందేమో = ________ + ________
2. బాగుందని = ________ + ________
3. మరేమివ్వగలరు = ________ + ________

**ఊ) కింది పదాలను కలిపి రాయండి.**

ఉదా : అక్షరాన్ని + అవ్వడం = అక్షరాన్నవ్వడం

1. ముద్దర్లు + ఉన్నట్లు = ________
2. దున్నుతాడు + అని = ________
3. చుట్టూరు + ఏసి = ________

P4G1E6

## ద్వితీయా విభక్తి

**ఋ) కింది పట్టికను గమనించండి. వాక్య రూపంలో రాయండి.**



| | | |
|---|---|---|
| లక్ష్మణుడు | | కాపాడాలి |
| దేవుడు | | గౌరవించాలి |
| చెట్లు | (ని / ను) | భార్య ఊర్మిళ |
| తల్లిదండ్రులు | | నమ్మేవారు ఆస్తికులు |
| పర్యావరణం | | నరకవద్దు |

ఉదా: లక్ష్మణుని భార్య ఊర్మిళ

1. ________
2. ________
3. ________
4. ________

పై ఉదాహరణ వాక్యాల్లో 'ని – ను' అనే విభక్తి ప్రత్యయాలు వాక్యాలను అర్థవంతం చేశాయి. ఇలా వాక్యంలోని పదాల మధ్యన చేరే నిన్, నున్, లన్, కూర్చి, గురించి అనే ప్రత్యయాలను **ద్వితీయావిభక్తి** అంటారు. సాధారణంగా కర్మను గురించి తెలియజేసే సందర్భంలో ద్వితీయావిభక్తి ప్రత్యయాలను ఉపయోగిస్తాం.



## ప్రాజెక్టుపని

అక్షరం / అమ్మకు సంబంధించిన పాటలను సేకరించండి. తరగతి గదిలో పాడండి.



www.apteachers.in



## నీతి పద్యం



ఆ॥వె॥ అమ్మయనెడి రెండు అక్షరములె గాని
అందులోని మహిమకంతు లేదు
అమ్మ మాట మధురమానంద భరితమౌ
అంతు లేని ప్రేమ అమ్మ ప్రేమ



## మీకు తెలుసా?

**కవాతు** : సైనికులు బృందంగా క్రమశిక్షణతో లయబద్ధంగా నడిచే పద్ధతి 'కవాత్' అని కూడా అంటారు. ఒక మార్గంలో అందరూ కలిసి ఒకేసారి కదలడం (పాద విన్యాసం). కవాతు నిర్వహించడం ద్వారా సైనికుల నిబద్ధత తెలుస్తుంది.

**అన్న ప్రాశన** : శిశువుకు మొదటిసారి అన్నం తినిపించే తంతు. దీని వలన శిశువుకు ఆయువు, తేజస్సు అభివృద్ధి చెందుతాయి. అన్నప్రాశన రోజు శిశువు ముందు బంగారు నగలు, డబ్బు, పుస్తకాలు, పెన్ను, కత్తి, పూలు మొదలైన వస్తువులను పెడతారు. శిశువు ఏ వస్తువును తాకుతాడో ఆ వస్తువుతో సంబంధమైన జీవనోపాధి లభిస్తుందని ఒక నమ్మకం.





## నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1. | పాఠం అర్థం చేసుకుని సొంత మాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | పాఠాన్ని ధారాళంగా చదవగలను. | ఔను / కాదు |
| 3. | పాఠంలోని పదాలను సొంత వాక్యాలలో ఉపయోగించగలను. | ఔను / కాదు |
| 4. | అమ్మప్రేమ గురించి నా మాటలలో రాయగలను. | ఔను / కాదు |



## ఉపాధ్యాయులకు సూచనలు

కన్నబిడ్డలను కంటికి రెప్పలాగా కాపాడుకొనే అమ్మను ఎలా గౌరవించాలో, వృద్ధాప్యంలో ఎలా చూసుకోవాలో విద్యార్థులకు వివిధ రూపాలలో వివరించగలరు.





www.apteachers.in



## చదవండి - ఆనందించండి

# దేశభక్తి



ఒక గ్రామంలో గుణవంతుడు అనే పెద్ద మనిషి ఉండేవాడు. ఆయనకు నలుగురు కుమారులు.వారికి వరుసగా వివేకానందుడు, రవీంద్రనాథ్ ఠాగూర్, సుభాష్ చంద్రబోస్, సుబ్బారావు అని పేర్లు. ఈ పిల్లలకు చదువుకొనేరోజుల్లో ఆ పేర్లు కొంచెం బాగున్నప్పటికీ రాను రాను ఆ పేర్లకు బదులు రాహుల్, రాజీవ్, శ్రవణ్, కిరణ్ అనే పేర్లుంటే బాగుండేదని భావించేవారు.

తండ్రి క్రమశిక్షణ, పెద్దలపట్ల గౌరవం ఇవన్నీ గుర్తుకు వచ్చి తండ్రి మాటకు ఎదురు చెప్పేవారు కాదు. కొన్నాళ్లకు తండ్రి మరణించాడు. కొడుకులు నలుగురు ఆస్తి పంపకానికి సిద్ధమయి ఒకచోట సమావేశం అయ్యారు. స్వేచ్ఛ లభించింది గనుక తమ పేర్లు కూడా మార్చుకోవాలని అనుకున్నారు. అంతలోనే వారి నాన్న స్నేహితుడు చంద్రశేఖర్ రావడం జరిగింది. కుశల ప్రశ్నలయ్యాక వారి ఉద్దేశాలను అతనికి వివరించారు.

చంద్రశేఖర్ వారు చెప్పినదంతా ఓపికగా విని "మీ నాన్న ఏ ఉద్దేశంతో ఆ పేర్లు పెట్టాడో చెబుతాను. అది విని మీకు ఇష్టం వచ్చిన నిర్ణయం తీసుకోండి" అని ఇలా చెప్పసాగాడు. "భారతీయత అంటే ఏమిటో చెప్పిన వివేకానందుడి పేరు, ప్రపంచంలోనే పేరెన్నికగన్న నోబెల్ బహుమతి సాధించిన రవీంద్రనాథ్ ఠాగూర్ పేరు, రవి అస్తమించని దేశంగా పేరు పొంది విర్రవీగుతున్న బ్రిటీష్ వారిని గడగడలాడించిన సుభాష్ చంద్రబోస్ పేరు, శాస్త్రవేత్తగా ఎందరికో ప్రాణదానం చేసి, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ప్రముఖ శాస్త్రవేత్త యల్లా ప్రగడ సుబ్బారావు పేరు మీకు పెట్టి మీ నాన్న దేశభక్తిని చాటుకున్నాడు. వీధుల్లో విగ్రహాలు పెట్టడం కాదు ప్రతి ఇంట్లో ఒక దేశభక్తి గల పౌరుడు ఉండాలని కోరుకున్న చదువురాని మహాజ్ఞాని మీ నాన్న" అని చెప్పి వెళ్ళిపోయాడు. అంతా విన్న నలుగురు కొడుకులు తమ తప్పును తెలిసికొని దేశ సమైక్యత అనేది ముందు ఇంట్లోనే ప్రారంభం కావాలని వారంతా కలిసి మెలిసి జీవించసాగారు. అన్నదమ్ముల ఐక్యత అందరికీ ఆదర్శమయింది.

> *నిరక్షరాస్యుడు మాట్లాడినా వినసొంపుగా ఉండే భాష - తెలుగు భాష*
>
> - హెన్రీ మోరిస్






www.apteachers.in

# 2 మాయాకంబళి

S3L8K5

## వినడం - ఆలోచించి మాట్లాడడం



1. చిత్రం ద్వారా మీరేమి గమనించారో చెప్పండి?
2. మీరు చదివిన కథల పుస్తకాల పేర్లు చెప్పండి?
3. కథల పుస్తకాలు చదవడం మీకు ఇష్టమా?ఎందుకు?

**ఉద్దేశం:** అద్భుతం ఆశ్చర్యాన్ని పుట్టిస్తుంది. ఆనందాన్ని కలిగిస్తుంది. ఊహా శక్తిని పెంచుతుంది. తార్కిక ఆలోచనను కలుగజేస్తుంది. ప్రవర్తనలో మార్పు తీసుకువస్తుంది. ఇలాంటి లక్షణాలను విద్యార్థులలో జానపద కథ ద్వారా పెంపొందించడమే పాఠ్యాంశ ఉద్దేశం.

## కవి పరిచయం



### కలువకొలను సదానంద

**(22.02.1939 - 25.08.2020)**

కలువకొలను సదానంద చిత్తూరు జిల్లా పాకాలలో జన్మించారు. 1992లో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. పిల్లలకథలు-శివానందలహరి, విందుభోజనం, చల్లని తల్లి, నీతి కథామంజరి, తుస్సన్న మహిమలు, పరాగ భూమి మొదలైన రచనలు చేశారు. చందమామ కథలు, వార్తాపత్రికల్లో కథానికలు రాశారు. 1966 లో 'బంగారు నడచిన బాట' నవలకు కేంద్రప్రభుత్వ విద్యాశాఖ బహుమతి, 1976 లో "నవ్వే పెదవులు - ఏడ్చే కళ్ళు" కథా సంపుటికి ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి అవార్డు, 2010 లో "అడవితల్లి" పిల్లల నవలకు కేంద్ర సాహిత్య బాలసాహితీ అవార్డు లభించాయి. ఈ పాఠ్యాంశం 'మాయాకంబళి' సంపుటినుండి గ్రహించబడింది.



www.apteachers.in

# మాయాకంబళి

పూర్వం హిమాలయ పర్వతాల్లో ఆత్మానందుడనే వృద్ధయోగి ఉండేవాడు. ఆయన గొప్ప మహిమలు గలవాడని తెలిసి చుట్టుపక్కల వాళ్లు తరచుగా చూడవచ్చి, తమకు గల సమస్యలను ఏకరువుపెట్టి పరిష్కార మార్గాలు చూపమని ఆయన ఏకాగ్రతను, చెడగొట్టుతూ ఉండేవారు. అందుచేత ఆయన తన పాత కంబళి మీద మంత్రజలం చల్లి, దానికొక మహిమను కలుగజేసాడు. ఆయన దాన్ని కప్పుకుంటే ఎవరికీ కనిపించేవాడు కాదు. ఈ రహస్యం మాత్రం ఎవరికీ తెలియదు.

ఒకరోజు ఆత్మానందుడు తన కంబళి భుజాన వేసుకుని, ఒక శిల మీదుగా దాటుతూ కాలుజారి, శిలకు అవతలఉన్న లోయలోకి దొర్లి పడిపోయి, స్పృహ కోల్పోయాడు. అతని కంబళి శిలకు ఇవతలిపక్క పడిపోయింది.

మరికొంత సేపటికి ఆ కనుమ దారిన పాత దుస్తులు అమ్మే ఒక చిల్లరవ్యాపారి సంతకు పోతూ, కంబళిని చూశాడు. అది చాలా పాతది ఎవరైనా ఏదో ధరకు దాన్ని కొనక పోతారా అనుకుని ఆ మనిషి దాన్ని మడిచి మూటలో పెట్టి, సంత జరిగే శోభావతీ నగరానికి వెళ్లాడు. శోభావతిలో ఓ ముసలి బిచ్చగాడు చలితో బాధ పడుతూ, పాత కంబళిని చౌకలో కొనుక్కుని వెంటనే దాన్ని కప్పుకున్నాడు. చూస్తుండగానే, బిచ్చగాడు అదృశ్యం కావటం గమనించి అందరూ ఆశ్చర్యపోయారు.

ఈ వింత వార్త క్షణాల మీద నగరమంతా పాకింది. ఆ కాలంలో శోభావతిలో దొంగతనాలు,అవినీతి, స్పర్థలు పెచ్చుమీరి ఉన్నాయి. శోభావతి రాజయిన చండీదత్తుడు ఎంత ప్రయత్నించినా వాటిని అదుపులో పెట్టలేకపోయాడు. ఈ సమయంలో కంబళి మహత్తు గురించి అందరికీ తెలియటంతో, దురాశాపరులు, బిచ్చగాడి కోసం వెతక సాగారు. అలాంటి అదృశ్యకరణితో దొంగతనాలు చేయవచ్చు. యథేచ్ఛగా అవినీతి కొనసాగించవచ్చు. పట్టుబడకుండా ప్రత్యర్థులను దెబ్బతీయవచ్చని వారి ఆలోచన.

కంబళి సహాయంతో అదృశ్యంగా తిరుగుతున్న బిచ్చగాడు నలుగురు అనుకునేమాటలు విని మరికొంత సేపటికి, తనకు రానున్న ప్రమాదాన్ని గ్రహించి, తన చేతికర్రను ఒక పొదలో పెట్టి, ఎలాంటి చప్పుడూ చేయకుండా మసలసాగాడు.ఆ కంబళి వల్ల వాడికి అడుక్కు తినటానికి కూడా లేక పోయింది. నగరంలో ఇక తనకెక్కడా భద్రతలేదనుకున్న ముష్టివాడు, ఊరి బయట ఉన్న పాడుబడిన దేవాలయం దగ్గరికి చేరుకున్నాడు. కొంతసేపటికి అక్కడికి నలుగురు దొంగలు వచ్చారు. వాళ్ళు కూడా బిచ్చగాని కంబళి గురించే మాట్లాడుకున్నారు.



ఆ రాత్రి అంతా వాడు ఆలోచించి, తన కంబళి కోసం దేశంలో హేమా హేమీలు తహతహ లాడుతున్నారనీ, అది తనకు ఎందుకూ పనికి రాదని రూఢీ చేసుకుని మర్నాడు తెల్లవారగానే తాను వాళ్ల కంటపడకుండా కంబళి కప్పుకుని అదృశ్యంగా రాజసభకు వెళ్లి, తాను కప్పుకున్న కంబళి తీసి, రాజు ఎదుట ప్రత్యక్షమయ్యాడు.



www.apteachers.in

"మహాప్రభూ ఈ కంబళి వల్ల నాకు ప్రాణహాని తప్ప, శాంతిగాని, సుఖంగాని లేదు" దీనిని మీ వద్దనే ఉంచండి, అని బిచ్చగాడు కంబళిని రాజుకు ఇచ్చాడు. రాజు దాన్ని స్వయంగా పరీక్షించి, దాని మహత్తును తెలుసుకుని బిచ్చగాడికి జీవితం సుఖంగా గడిచే ఏర్పాటు చేసి, కంబళి తాను తీసుకున్నాడు. ఈలోపల కొండమీద పడిపోయిన ఆత్మానందుడు కోలుకుని, తన కంబళి చండీదత్తుడి వద్ద ఉన్నదని తెలుసుకుని శోభావతీ నగరానికి వచ్చి రాజును ఏకాంతంగా కలుసుకుని, తన కంబళి తనకియ్యమని అడిగాడు. రాజు అందుకు అభ్యంతరం చెబుతూ, "రాజ్య శ్రేయస్సు దృష్ట్యా, ఇది నా దగ్గర ఉండటమే మంచిది," అన్నాడు.

"రాజా! నేనుకూడా రాజ్యశ్రేయస్సు కోసమే చెబుతున్నాను. అసాధారణ శక్తులవల్ల మంచికంటే చెడు జరగటానికి  ఎక్కువ అవకాశాలున్నాయి. ఇలాంటి మహిమాన్వితమైన వస్తువు మనిషిని పాప కార్యాలకు, నీతి బాహ్యమైన పనులకూ పురికొల్పుతుంది. ఉత్తముడివైన నువ్వు భ్రష్టుడివి కావటం నాకిష్టం లేదు," అన్నాడు ఆత్మానందుడు.

శతవిధాల చెప్పినా, రాజు తన వాదంతో ఏకీభవించక పోయేసరికి, "స్వానుభవంలో తప్ప నీకు ఈ విషయం బోధపడదు" అంటూ నిట్టూర్చాడు.  తన కంబళిని రాజు వద్ద ఉంచటానికి ఒప్పుకుని, ఎందుకైనా మంచిదని చెప్పి, రాజు చేతికి ఒక రక్షాబంధం కట్టి వెళ్లిపోయాడు.

కంబళి సహాయంతో రాజు దొంగల ముఠాలను, అనేక మంది అవినీతిపరులను కఠినంగా శిక్షించబడటంతో నగరంలో నేరాలు, అక్రమాలు పూర్తిగా తగ్గిపోయాయి. చండీదత్తుడి మనస్సుకు కొంత ప్రశాంతత చేకూరింది.

ఒకనాడు రాజు సభా మందిరంలో రాజనర్తకి అయిన చంచల నాట్యానికి ఆనంద భరితుడై నర్తకిని ఏం కావాలని అడిగాడు. చంచల మాయాకంబళిని రెండు రోజుల పాటు తనవద్ద ఉండనియ్యమని రాజును కోరింది. ఆమె ముచ్చటను రాజు నిరాకరించలేక శయన మందిరంలో ఉన్నదని వచ్చి తీసుకొని వెళ్లు అన్నాడు.

రాజు శయన మందిరానికి చంచల వచ్చి, కంబళి కప్పుకుని తిరుగుముఖం పట్టింది. వెళ్లిపోతున్న ఆమెను చూసి రాజు ఆశ్చర్యచకితుడైనాడు. ఆమె అతనికి స్పష్టంగా కనిపిస్తున్నది దానికి కారణం ఆత్మానందుడు తన చేతికి కట్టిన రక్షాబంధం అయి వుంటుందని రాజుకు తోచింది.

చంచల తిన్నగా తన మందిరానికి వెళ్ళక, మరొక దిక్కుగా, కోశాధికారి విక్రముడి మందిరానికి వెళ్ళటం చండీదత్తుడు చూశాడు. చంచల అతని వద్దకు ఎందుకు వెళ్ళి వుంటుందని ఆలోచిస్తూ, చండీదత్తుడు శయనాగారానికి వెళ్ళి పడుకున్నాడు, కానీ అతనికి నిద్ర పట్టలేదు.

ఆ రాత్రివేళ విక్రముడు కంబళి కప్పుకొని, చేత కత్తిపట్టుకుని తన శయనాగారానికి ప్రవేశించడం రాజు చూసి, తనను చంపడానికి వస్తున్నాడని గ్రహించి లేచి చివాలున కత్తిదూసి, విక్రముడి మీద పడ్డాడు. రాజు నిద్ర పోతుంటాడని, మేలుకుని వున్నా కంబళి మూలాన తనను చూడలేడని నమ్మిన విక్రముడు ఇలాంటి పరిణామానికి సిద్ధంగా లేక, రాజు చేతిలో తేలికగా చచ్చిపోయాడు.

రాజాజ్ఞ ప్రకారం భటులు చంచలను బంధించి తెచ్చారు. రాజును హత్య చేసి వాళ్ళ వారసులను బంధించి తాను రాజు కావాలని విక్రముడు అనుకున్నాడని, చంచల కంబళి ఇచ్చి చేసిన సహాయానికి ఆమెను పట్టపురాణి చేస్తానని ప్రలోభపెట్టాడని ఆమె అందుకు ఒప్పుకున్నదని భటులు తెలియజేశారు. చండీదత్తుడు ఆమెను దేశం నుంచి బహిష్కరించాడు. ఆ మర్నాడే రాజు హిమాలయాలలో ఆత్మానందుడున్న చోటికి వెళ్లి, "స్వామీ, మీ కంబళిని మీరే ఉంచుకోండి, దీనివల్ల మంచి ఆలోచనతో మంచి చేయవచ్చని అనుకున్నాను. కాని దీనివల్ల మనుష్యులలో స్వార్థం, నీచత్వం, చెడు ఆలోచనలు పెరిగి ప్రాణాలకే ముప్పు కలుగుతుందని ఇచ్చేశాడు.



www.apteachers.in



ఆ కంబళి దుష్టుల చేతికి పోతే రాజుకు ఎంత ప్రమాదమో ఆత్మానందుడికి తెలుసు. కాబట్టే ఆయన శోభావతి నగరానికి వెళ్లి రాజును కంబళి ఇమ్మని అడిగాడు, రాజుకు రక్షాబంధనం కట్టాడు. రాజు కూడా దీనివల్ల వచ్చే ప్రమాదం గ్రహించగానే కంబళిని ఆత్మానందుడికి తిరిగి ఇచ్చేశాడు. ఆత్మానందుడు "నీ వద్ద ఈ కంబళి ఉందనే భయం ప్రజల్లో ఉంటే చాలు" అని నవ్వుతూ దానిని తీసుకున్నాడు.

## ఇవి చేయండి

**ఉపాధ్యాయుడు చెప్పిన కింది పదాలను (ఉక్తలేఖనం) రాయండి.**

మహత్తు, రాజ్యశ్రేయస్సు, ఆశ్చర్యచకితుడు, శయనాగారము, ప్రలోభపెట్టడం, అదృశ్యకరణి, రాజాజ్ఞ

## అవగాహన – ప్రతిస్పందన

1) పాఠంలోని మాయాకంబళి వలే మానవ జీవితంలో సెల్‌ఫోన్, సమయం, సంపద, మాటలు వంటివి విలువైనవే. వీటిని గురించి మీ సొంత మాటలలో చెప్పండి.

2) కథలోని మాయాకంబళి మీకు లభిస్తే దానిని ఏ విధంగా ఉపయోగిస్తారో చెప్పండి.

3) మీరు చదివిన ఏదైనా కథను మీ సొంత మాటలలో చెప్పండి.



www.apteachers.in

4) కింది గద్యాన్ని చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి.

ప్రతి ఇంట్లో ఎన్ని భాషలు నేర్చుకున్నా మాతృభాషను విస్మరించకుండా ఉండాలి. భాష నిత్యం ప్రవహించే స్రవంతి. జీవనదిలా ప్రవహించే గోదావరి. నన్నయ కాలం నాటి గోదావరే ఇప్పుడూ ఉన్నా అందులో నీరు నిత్యం మారుతూనే ఉంటుంది. పాతనీరు పోయి కొత్తనీరు వచ్చి చేరుతూనే ఉంటుంది. భాష కూడా మార్పులకు గురవుతూనే ఉంటుంది. భాష నిలువ నీటి మడుగుగా మారితే అది సజీవ భాష కాదు అనే చెప్పాలి. అటువంటి పరిస్థితి ఏ భాషకు కలుగకూడదని గిడుగు రామ్మూర్తి గారు అన్నారు.

ప్రశ్నలు:

1. ప్రతి ఇంట్లో ఏ భాష మాట్లాడుతారు?
2. భాష అనేది నిత్యం ఏమవుతూ వుంటుంది?
3. భాషను ఏ నదితో పోల్చారు?
4. ఈ వచనంలోని మాటలు ఎవరన్నారు?





## వ్యక్తీకరణ - సృజనాత్మకత

అ) కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులు రాయండి.

1. భిక్షగాడు మాయా కంబళిని ఎందుకు వద్దనుకున్నాడు.?
2. ఆత్మానందుడు రాజుకు రక్షాబంధం ఎందుకు కట్టాడు.?
3. కలువకొలను సదానంద గురించి మీరు తెలుసుకున్న అంశాలను రాయండి?

ఆ) ఈ కింది ప్రశ్నలకు 8 నుంచి 10 వాక్యాలలో జవాబులు రాయండి.

1. మాయాకంబళిని రాజు మొదట ఎందుకు కావాలనుకున్నాడు? తరువాత ఎందుకు తిరిగి ఇచ్చేశాడు?
2. మాయాకంబళి కథా సారాంశాన్ని మీ సొంతమాటలలో రాయండి.
3. విద్యార్థులూ! మీరు మీ ఊహాశక్తితో ఒక కథను రాయండి.



## భాషాంశాలు

అ) కింద గీత గీసిన పదాలకు అర్థాలు రాయండి. వాటితో సొంతవాక్యాలు రాయండి.

1. పక్షులు యథేచ్ఛగా ఆకాశంలో తిరుగుతున్నాయి.

   ఉదా : యథేచ్ఛగా = స్వేచ్ఛగా

   మనం స్వేచ్ఛగా మనలోని భావాలు చెప్పాలి.

2. బియ్యం చౌక ధరకు అమ్ముతున్నారు.

   ..............................................................





www.apteachers.in

3. చెడ్డ పనులు ఎవరైనా చేస్తే అభ్యంతరం చెప్పాలి.

........................................................................................

4. చలి వేసినప్పుడు గొంగళి కప్పుకుంటాను.

........................................................................................

## ఆ) కింది ప్రకృతికి వికృతిని జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| 1. | ఆశ్చర్యము | ( ) | అ) మొగము |
| 2. | రాత్రి | ( ) | ఆ) ఱేడు |
| 3. | రాజు | ( ) | ఇ) అచ్చెరువు |
| 4. | ముఖము | ( ) | ఈ) సుకం |
| 5. | సుఖం | ( ) | ఉ) రాతిరి |

## ఇ) కింది వాక్యాలలో సమానార్థక పదాలు గుర్తించి రాయండి.

1. పర్వతాలు ఎత్తుగా ఉన్నాయి. ఆ శైలము మీద చెట్లు ఉన్నాయి. ఆ గిరులు మంచుతో కప్పబడి ఉన్నాయి.

........................................................................................

2. ఆ పట్టణంలో రాజు ఎంతో ఉత్తముడు. అందుకే ఆ భూపాలుడ్ని అందరూ నరేంద్రుడు అని పిలుస్తారు.

........................................................................................

3. రాజు కరవాలంతో యుద్ధం చేస్తాడు. ఆ ఖడ్గం శత్రువుల తలను ఖండిస్తుంది.

........................................................................................

## ఈ) కింది పదాలను సొంతవాక్యాలలో ప్రయోగించండి.

**ఉదా :** ఏకాగ్రత : ఏ విషయం మీదైనా ఏకాగ్రత పెట్టినట్లయితే విజయం సాధిస్తారు.

1) ప్రశాంతత : ........................................................................

2) తిరుగుముఖం : ........................................................................

3) ప్రలోభ పెట్టడం : ........................................................................

4) శ్రేయస్సు : ........................................................................

5) దురాశాపరులు : ........................................................................

6) కంటపడకుండా : ........................................................................



www.apteachers.in

ఉ) ఎటునుంచి చదివినా ఒకే పదం వచ్చే 'కచిక' పదాలకు (పద భ్రమణం) వాక్యాల ఆధారంగా జవాబులు రాయండి.

ఉదాహరణ : నటులు చేసేది – నటన



1. చింతకాయ రుచి ------------
2. శరీరాన్ని కప్పే వస్త్రానికి మరొక పేరు ------------
3. గాలి, వెలుతురు కోసం ఇంటికి పెట్టేది. ------------
4. ఇది తీయడమంటే నిద్రపోతున్నాడని అర్థం ------------
5. సముద్రపు ఆల్చిప్పలో వుండేది -------------

ఇలాంటి మరికొన్ని పదాలను సేకరించి రాయండి.

1. ------------
2. ------------
3. ------------
4. ------------
5. ------------
6. ------------

T7Y4Q6

## వ్యాకరణాంశాలు

అ. కింది వాక్యాలను గమనించండి.



| | |
|---|---|
| 1. | పోతన భాగవతం రచించాడు. |
| 2. | ఆవు పాలు ఇచ్చింది. |
| 3. | రాజు వేటకు వెళ్ళాడు. |
| 4. | రాము అన్నం తిన్నాడు. |
| 5. | గీత పుస్తకం తెచ్చింది. |

క్రియకు ముందు భాగంలో ఎవరు? ఏది? అని ప్రశ్నిస్తే వచ్చే జవాబును గమనించండి.

ఉదా: భాగవతాన్ని ఎవరు రచించారు? – పోతన

1. పాలు ఇచ్చే జంతువు ఏది?
2. వేటకు ఎవరు వెళ్ళారు?
3. అన్నం ఎవరు తిన్నారు?
4. పుస్తకం ఎవరు తెచ్చారు?

క్రియను ఎవరు? ఏది? అని ప్రశ్నించినప్పుడు వస్తున్న సమాధానాన్ని కర్తగా చెప్పవచ్చు.



www.apteachers.in

**కింది వాక్యాలను చదవండి. కర్తను గుర్తించి గీతగీసి, పక్కన రాయండి.**

ఉదా. :- ఆత్మానందుడు కంబళిని భుజాన వేసుకొని వెళ్ళాడు. (ఆత్మానందుడు)

1. భిక్షగాడు మాయాకంబళితో అదృశ్యమైయ్యాడు. ( )
2. విక్రముడు కత్తిపట్టుకొని రాజు మందిరానికి వెళ్ళాడు. ( )
3. చండీదత్తుడు విక్రముడిని సంహరించాడు. ( )
4. భటులు చంచలను బంధించారు. ( )

## ఉత్వసంధి

**ఆ) కింది వాక్యాలను చదవండి. గీతగీసిన పదాలను పరిశీలించి విడదీసి రాయండి.**



1. భద్రాచల రాముడతడు.
2. వినాయక చవితికి సెలవిచ్చారు.
3. బడి గంటలు మ్రోగుచున్నవి.
4. మనిషికి కొంచెమైనా ధర్మగుణం ఉండాలి.
5. గంగి గోవు పాలు పద్య భావమేమి.
6. ప్రజలందరూ కరోనాకు భయపడుతున్నారు.

| | సంధి రూపం | | విడదీసిన రూపం | | |
|---|---|---|---|---|---|
| ఉదా : | రాముడతడు | = | రాముడు | + | అతడు |
| 1. | మ్రోగుచున్నవి | = | | + | |
| 2. | కొంచెమైనా | = | | + | |
| 3. | భావమేమి | = | | + | |
| 4. | ప్రజలందరూ | = | | + | |

పై ఉదాహరణలు గమనించినప్పుడు పూర్వ స్వరంగా 'ఉ' ఉంది. కనుక దీనిని **ఉత్వసంధి** అని చెప్పవచ్చు.

**ఈ పాఠంలో ఉన్న ఉకారసంధి పదాలను గుర్తించి విడదీసి రాయండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఉదా: | నగరమంతా | = | నగరము | + | అంతా |
| 1) | .............................. | = | | + | |
| 2) | .............................. | = | | + | |
| 3) | .............................. | = | | + | |
| 4) | .............................. | = | | + | |



www.apteachers.in

ఇ) కింది గద్యాన్ని చదివి భాషాభాగాలను గుర్తించండి.



సంతోష్, శ్యామల జంతు ప్రదర్శనశాలకు వెళ్లారు. వారు అక్కడ క్రూర మృగాలైన సింహం, పులి, పొడవైన దంతాలు కలిగిన ఏనుగును చూశారు. శ్యామల సంతోషాన్ని ఆపుకోలేక అబ్బో! ఎంత పెద్ద జంతువులో! అని ఆశ్చర్య పోయింది. పచ్చని రామచిలుకలు, అందమైన నెమళ్ళను చూశారు. తరువాత అక్కడ ఉన్న దుకాణంలోకి వెళ్ళి తినుబండారాలు తిన్నారు. "ఓ.....సంతోష్ ఇటువైపు చూడు అవి ఎంత బాగున్నాయో!" అని కౌజుపిట్టలను శ్యామల, సంతోష్ కి చూపించింది. ప్రదర్శనశాలలో ఉన్న ఒక లేడి కాలికి గాయం కాగా దానిని చూసి సంతోష్ అయ్యయ్యో! లేడి కాలి నుండి రక్తం కారుతోందని సానుభూతిని వ్యక్తం చేశాడు.

1. నామవాచకం : ______________________
2. సర్వనామం : ______________________
3. క్రియ : ______________________
4. విశేషణం : ______________________
5. అవ్యయం : ______________________

మాయాకంబళి పాఠంలోని భాషాభాగాలను ఐదింటిని గుర్తించి రాయండి.

1. ______________ 2. ______________ 3. ______________

4. ______________ 5. ______________

గ్రంథాలయంలో మీరు చదివిన 5 కథలను అందులోని నీతిని కింది పట్టికలో రాయండి.

| క్ర.సం. | పుస్తకం/ కథ పేరు | తెలుసుకున్న నీతి |
|---|---|---|
| 1. | | |
| 2. | | |
| 3. | | |
| 4. | | |
| 5. | | |



www.apteachers.in



## నీతి పద్యం

తే॥గీ సర్వ తీర్థాభిగమనంబు సర్వవేద
సమధిగమము సత్యంబుతో సరియుగావు
ఎఱుగు మెల్ల ధర్మంబుల కెందు పెద్ద
యండ్రు సత్యంబు ధర్మజ్ఞులైన మునులు.

**భావం :** పుణ్య నదులలో స్నానం చేయడం, సమస్త వేదాలు అధ్యయనం చేయడం ఒక్క సత్యానికి సాటిరావు. అన్ని ధర్మాల కంటే నిజం పలకడమే గొప్ప ధర్మం అని మునులు చెపుతారు. నన్నయ ఈ చిన్న పద్యంలో సత్యాన్ని దాని ప్రాధాన్యతను గురించి ఎంతో చక్కగా చెప్పాడు.

అశ్వమేధం వంటి యాగాలు చేయడం రాజులకే సాధ్యం. పుణ్యక్షేత్రాలు దర్శించడానికి ధనం ఉండాలి. నిజం చెప్పడానికి మాత్రం ఏమీ ఖర్చు లేదు. అయితే దాని ఫలితం ఎంతో విలువైనది. ఒక్క సత్యవాక్కు ఎంతటి పుణ్యాన్ని కలిగిస్తుందో, ఒక అబద్ధం అంతకంటే ఎక్కువ పాపాన్ని, నష్టాన్ని కలిగిస్తుందని గ్రహించాలి.



## మీకు తెలుసా?

**శతవిధాల** : శతవిధాలుగా అంటే వంద విధాలుగా చెప్పడం. ఏదైనా ఒక విషయాన్ని అనేక రకాలుగా తెలియజేస్తున్నారని తెలిపే పదబంధం.

**స్వానుభవం** : తనకు తాను ఏదైనా చేయడం ద్వారా అలవడే నేర్పు.



## నేనివి చేయగలనా?

1. పాఠంలోని కథను సొంత మాటల్లో చెప్పగలను. — ఔను/ కాదు
2. పాఠంలోని కథను నేను సొంతంగా చదవగలను. రాయగలను. — ఔను/ కాదు
3. పాఠంలోని పదాలను సొంత వాక్యాలలో ఉపయోగించగలను. — ఔను/ కాదు.
4. కథను ఊహించి రాయగలను. — ఔను/ కాదు



## ఉపాధ్యాయులకు సూచనలు

1. విద్యార్థుల చేత పాఠాన్ని చక్కగా చదివించాలి.
2. విద్యార్థులకు కథలపట్ల ఆసక్తి కల్గించేలా మరిన్ని కథలు సేకరించి చదివించండి.
3. రచయిత కలువకొలను సదానంద కథలను సేకరించండి. పిల్లలకు పరిచయం చేయండి



www.apteachers.in



**చదవండి - ఆనందించండి**

# మనిషి

యూనాను (గ్రీకు) దేశంలో జాంథస్ అనే పేరుగల ఒక ధనవంతుడు ఉండేవాడు.

ఈసప్ అనేవాడు అతనికి బానిసగా ఉండేవాడు. ఈసప్ తెలితేటలు గలవాడు. జాంథస్ ఈసప్ ను ఒకనాడు ఇట్లా ఆదేశించాడు - 'పోయి చూచిరా, నీటి తొట్టి (బాత్ టబ్) వద్ద ఎందరు మనుషులు ఉన్నారు? అక్కడకు వెళ్ళి నేను స్నానం చేసి రావాలి.' తిరిగివచ్చి అతడు యజమానితో చెప్పాడు - 'అయ్యా నీటి తొట్టివద్ద ఒకేఒక మనిషి ఉన్నాడు. జాంథస్ ఈసప్ ను వెంట పెట్టుకొని స్నానాలగది దగ్గరకు వెళ్ళాడు. వెళ్ళి చూస్తే అక్కడ అడుగుతీసి అడుగుపెట్టటానికి కూడ చోటులేదు. ఆయనకు కోపం వచ్చింది. ఏమిరా అబద్ధం చెప్పావు. సిగ్గులేదా?వ్యర్థుడా! నీవు ఏమని చెప్పావు? స్నానాలతొట్టి దగ్గర ఒకేఒక మనిషి ఉన్నాడన్నావు. మరి ఈ గుంపు ఎక్కడనుండి వచ్చింది?



ఈసప్ వినయపూర్వకంగా ఇలా జవాబు చెప్పాడు. అయ్యా! నేను సరిగా ఉన్న విషయమే చెప్పాను. నేను ఇక్కడికి వచ్చేటప్పుడు త్రోవలో ఒక పెద్దరాయి పడివుంది. వచ్చేపోయేవాళ్ళకు అది తగులుతోంది. అది తగిలి వారు క్రిందపడుతున్నారు. దానిని తొలగిద్దామన్న ఆలోచన ఏ ఒక్కరికీ కలుగలేదు. కొంచెం సేపటి తరువాత ఒక వ్యక్తి అక్కడికి వచ్చాడు. అతడు తన శక్తి అంతా ఉపయోగించి త్రోవలోనుండి దానిని తొలగించాడు. స్నానాలగది వద్దకు వెళ్ళాను. అక్కడ ఒక నిరుపేద బిచ్చగత్తె నిలుచునివుండగా చూశాను. ఆమె చాలాసేపటినుండి అక్కడే నిలుచొనివుంది. స్నానం చేస్తున్నవారిని ఆమె నీరు అడిగింది. కాని ఏ ఒక్కరు ఆమెవైపు చూడలేదు. త్రోవలో రాయి తొలగించిన వ్యక్తే బిచ్చగత్తెకు మంచినీళ్ళు ఇచ్చాడు.

అయ్యా! ఇప్పుడు మీరే చెప్పండి. స్వార్థపరులు, తమకోసం తాము జీవించేవాళ్ళు ఇతరుల కష్టాన్ని తొలగించనివారు వీరు మనుషులుగా పిలవబడటానికి యోగ్యులా? నాకు మాత్రం అక్కడ ఆ ఒకేఒక వ్యక్తి కనిపించాడు. అతనిలో మానవత్వం వుంది. అందుకే నేను చెప్పాను అక్కడ ఒకేఒక మనిషి ఉన్నాడు, అని. జాంథస్ కు ఇదంతా వినేసరికి ఎంతో సంతోషం వేసింది.

"నీవు నీకోసం బ్రతికితే అది పశు ప్రకృతి.నీవు ఇతరుల కోసం జీవిస్తే అది మానవ సంస్కృతి"

**"జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ"**
**జన్మనిచ్చిన తల్లి, జన్మనిచ్చిన భూమి స్వర్గం కంటే గొప్పవి.**





www.apteachers.in

# 3 చిన్ని శిశువు

## వినడం - ఆలోచించి మాట్లాడడం



1. పై చిత్రాలు చూడండి. చిత్రాల గురించి మాట్లాడండి.
2. పిల్లలు ఎవరెవరు ఏమి చేస్తున్నారో ఊహించి చెప్పండి.

**ఉద్దేశం:** తల్లిదండ్రులు తమకు పుట్టిన శిశువును చూసి ఆనందిస్తారు. ఆ చిన్నారిని కన్నా! చిన్నా! నాన్నా! బుజ్జీ! అని రకరకాల ముద్దు పేర్లతో పిలుస్తుంటారు. ఆ శిశువు నవ్వులు, చేష్టలు చూసి మురిసిపోతుంటారు. అలా అన్నమయ్య బాల కృష్ణుని బాల్యాన్ని ఊహించాడు. దానిని వర్ణించిన తీరును చెప్పడమే పాఠ్యాంశ ఉద్దేశం.

### కవి పరిచయం

## తాళ్ళపాక అన్నమాచార్యులు

(09.05.1408-23.02.1503)



అన్నమాచార్యులు కడపజిల్లా, తాళ్ళపాక గ్రామంలో జన్మించారు. తల్లి లక్కమాంబ, తండ్రి నారాయణసూరి. అన్నమయ్య క్రీ.శ. 1408-1503 మధ్యకాలంలో జీవించాడు. అన్నమయ్య తెలుగులో తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని స్తుతిస్తూ 32 వేల సంకీర్తనలు రచించిన వాగ్గేయకారుడు. అవేగాక 12 శతకాలు, ద్విపదరామాయణం, సంకీర్తనలక్షణం, శృంగారమంజరి, వేంకటాచలమాహాత్మ్యం మొదలైనవి కూడా రచించారు. ఇందులో కొన్ని అలభ్య రచనలున్నాయి. అన్నమయ్య తన రచనలను శ్రీ వేంకటేశ్వర స్వామికి అంకితం చేశాడు. అన్నమయ్యకు 'పదకవితా పితామహుడు' అనే బిరుదు ఉంది.



www.apteachers.in

# చిన్ని శిశువు



ప॥ చిన్ని శిశువూ చిన్ని శిశువూ
ఎన్నడుం జూడమమ్మ యిటువంటి శిశువూ ॥

చ॥ తోయంపు గురులతోడ దూగేటి శిరసు, చింత
కాయల వంటి జడల గముల తోడ
మ్రోయుచున్న కనకపు మువ్వల పాదాలతోడ
పాయక యశోదవెంట పాఱాడు శిశువూ ॥ ॥చిన్ని॥

చ॥ ముద్దుల వ్రేళ్ళతోడ మొరవంక యుంగరాల
నిద్దపుం జేతుల పైడి బొద్దుల తోడ
అద్దపుం జెక్కులతోడ అప్ప లప్ప లని నంత
గద్దించి యశోదమేను కౌగిలించు శిశువూ ॥ ॥చిన్ని॥

చ॥ బలుపైన పొట్టమీది పాలచారలతోడ
నులివేడి వెన్న దిన్న నోరి తోడ
చెలగి నేడిదె వచ్చి శ్రీవేంకటాద్రిపై
నిలిచి లోకములెల్ల నిలిపిన శిశువూ ॥ ॥చిన్ని॥

## సారాంశం

అన్నమయ్య భక్తిభావంతో చిన్నికృష్ణుని బాల్య చేష్టలను కళ్ళకు కట్టినట్లు వర్ణించాడు. అమ్మలారా! ఇలాంటి చిన్ని శిశువును ముందెన్నడూ చూడలేదు. ఈ చిన్ని శిశువు తన శిరస్సును మాటిమాటికి ఊపుతున్నాడు. అతని జడలు చింతకాయల వలె వంకరలు తిరిగి ఊగుతున్నాయి. తన లేలేత పాదాలకు ఉన్న బంగారు గజ్జెలకు ఉన్న మువ్వలు ఘల్లు ఘల్లుమని మ్రోగుతున్నాయి. అలా ముద్దు లొలికే శిశువు తల్లి యశోదను విడవకుండా అంటి పెట్టుకొని తిరుగుతున్నాడు.

చిన్నికృష్ణుని మృదువైన చేతివేళ్ళు ముద్దొస్తున్నాయి. ఆ శిశువు చేతి వేళ్ళకు మెరిసే ఉంగరాలున్నాయి. అతని చెక్కిళ్ళు అద్దం వలె మెరుస్తున్నాయి. చిన్నతండ్రీ ! చిన్నతండ్రీ ! అనగానే చిన్నికృష్ణుడు ఆనందంతో అరుస్తూ కేరింతలు కొడుతున్నాడు. యశోద దగ్గరకు వెళ్ళి ఆమెను గట్టిగా కౌగిలించుకున్నాడు.

చిన్నికృష్ణుడు కడుపునిండా పాలు తాగాడు. తన బొజ్జ మీద కట్టిన పాలచారలు కనిపిస్తున్నాయి. నోటిలో నులివెచ్చని వెన్న ఉంది. అలాంటి చిన్ని శిశువు నేడు వేంకటాచలంపై నిలిచి వేంకటేశ్వరునిగా దర్శనమిస్తున్నాడు. ఈ లోకాలన్నింటినీ కాపాడుతున్నాడని అన్నమయ్య వివరించాడు.



www.apteachers.in



## ఇవి చేయండి

**ఉపాధ్యాయుడు చెప్పిన కింది పదాలను (ఉక్తలేఖనం) రాయండి.**

శిశువు, శిరసు, మువ్వలు, పైడి, మేను, కురులు, గద్దించి, కీర్తన, వెన్న, కౌగిలించు, వాగ్గేయకారుడు, చెక్కులు, తోయం, బలుపు, మొరవంక, బొద్దు



## అవగాహన - ప్రతిస్పందన

1. చిన్ని శిశువు గేయాన్ని భావయుక్తంగా, రాగయుక్తంగా పాడండి.
2. పిల్లల బాల్యాన్ని మీ సొంత మాటల్లో చెప్పండి.
3. తల్లికి బిడ్డలపై ఎలాంటి మమకారం ఉంటుందో చెప్పండి.

4. **కింది కీర్తనను చదవండి. ప్రశ్నలకు జవాబులు రాయండి.**

జో అచ్యుతానంద జోజో ముకుందా
రావె పరమానంద, రామ గోవిందా జోజో జోజో

పాలవారాశిలో పవళించినావు,
బాలుగా మునులకు అభయమిచ్చినావు,
మేలుగా వసుదేవుకుదయించినావు,
బాలుడై ఉండి గోపాలుడైనావూ జోజో జోజో

నందు నింటను జేరి నయముమీరంగా
చంద్రవదనలు నీకు సేవచేయంగా
అందముగ వారింధ్ల ఆడుచుండంగా
మందలకు దొంగ మా ముద్దురంగా జోజో జోజో



### ప్రశ్నలు

1. అన్నమయ్య జోల పాటలో ఎవరిని గురించి వర్ణించాడు?
2. కృష్ణుడు ఎవరి ఇంట పెరిగాడు?
3. కృష్ణుడు ఎవరికి పుత్రుడుగా జన్మించాడు?
4. మునులకు అభయమిచ్చినది ఎవరు?



www.apteachers.in



## వ్యక్తీకరణ - సృజనాత్మకత

**అ) కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులు రాయండి.**



1. చిన్ని శిశువు జడల గురించి రాయండి ?
2. చిన్ని కృష్ణుడు ఎలాంటి ఆభరణాలు ధరించాడు ?
3. అన్నమయ్యను గురించి రాయండి.

**ఆ) కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో జవాబులు రాయండి.**

1. చిన్ని శిశువు పాఠ్యభాగ సారాంశాన్ని సొంత మాటల్లో రాయండి ?
2. అన్నమయ్య చెప్పిన శిశువుకి మీరు చూసిన శిశువుకి గల పోలికలు రాయండి ?
3. చిన్నపిల్లల చేష్టల గురించి మీ మాటల్లో రాయండి.



## భాషాంశాలు

**అ) కింది గీత గీసిన పదాలకు అర్థాలు రాయండి. వాటితో సొంత వాక్యాలు రాయండి.**

ఉదా :- ఈ రోజు పైడి ధర పెరిగింది.

పైడి = బంగారం

స్త్రీలకు బంగారు ఆభరణాలు శోభనిస్తాయి.



1. చిన్ని కృష్ణుడికి నవనీతం అంటే ఇష్టం.
2. చిన్న పిల్లల కురులు నిగనిగలాడుతుంటాయి.
3. తల్లికి శిశువు సంరక్షణ ముఖ్యం
4. గణపతికి ఏనుగు శిరస్సు ఉంటుంది.

**ఆ) కింది వాక్యాలలో సమానార్థక పదాలు (పర్యాయ పదాలు) గుర్తించి రాయండి.**

ఉదా : మేను = దేహం, తనువు, కాయం



1. ఇది పుత్తడి బొమ్మ, అది స్వర్ణ దేవాలయం

   బంగారం ........................................

2. కిటికి దర్పణం బాగుంది. రేఖ చేతిలో ముకురం ఉంది.

   అద్దం ........................................

3. మా అయ్య పొలానికి వెళ్ళాడు. మా స్నేహితుని నాన్న ఉపాధ్యాయుడు.

   తండ్రి ........................................

4. ఆమె శిరోజాలు పొడవుగా ఉన్నాయి, ఈమె కేశాలు పొట్టిగా ఉన్నాయి.

   కురులు ........................................



www.apteachers.in

ఇ) కిందివానిలో ప్రకృతి, వికృతులను జతపరచండి.

| | | | |
|---|---|---|---|
| 1. తింత్రిణి | (     ) | 1. | పాలు |
| 2. పయసు | (     ) | 2. | కన్నడు |
| 3. భృంగారం | (     ) | 3. | చింత |
| 4. కృష్ణుడు | (     ) | 4. | చేత |
| 5. చేష్ట | (     ) | 5. | బంగారు |

ఈ) కింది పదాలకు వ్యతిరేక పదాలు రాయండి

1. చిన్న × ------------
2. కోపం × ------------
3. తిని × ------------
4. పైన × ------------
5. వేడి × ------------



ఉ) కింది పదపట్టికను చదవండి. పట్టిక ఆధారంగా కొన్ని పదాలు రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| శి | శు | వు | వె | న్న |
| ర | కౌ | గి | లిం | చు |
| సు | ము | వ్వ | లు | పా |
| పై | ముం | గు | రు | లు |
| డి | అ | న్న | మ | య్య |

ఉదా : మువ్వలు
1. ----------
2. ----------
3. ----------
4. ----------
5. ----------

## వ్యాకరణాంశాలు

**నిత్యం**

కింది వాక్యాలను చదవండి. గీతగీసిన పదాలను పరిశీలించండి.

1. టంగుటూరి ప్రకాశం పంతులు తెల్లవారికి సింహస్వప్నం.
2. చుక్కలు మిలమిల మెరుస్తాయి ఎందుకని?
3. కొత్తగా వచ్చిన వ్యక్తిని మీరెవరు? అని నాన్న అడిగాడు.
4. మా రాజు మనసైన రాజు.
5. ప్రజలు అల్లూరి సీతారామరాజెక్కడని అడిగారు.



www.apteachers.in

**కింది పదాలను విడదీసి రాయండి.**

ఉదా : ప్రకాశమతడు = ప్రకాశము + అతడు

1. ఎందుకని = ________ + ________
2. మీరెవరు = ________ + ________
3. మనసైన = ________ + ________
4. రాజెక్కడ = ________ + ________

పై పదాలలో పూర్వ స్వరంగా 'ఉ' ఉంది. దాని పరస్వరంగా 'అ', 'ఇ', 'ఉ', 'ఎ', 'ఒ' వంటి ఏదైనా అచ్చుపరమైన సందర్భంలో సంధి తప్పకుండా జరుగుతుంది. సంధి అంటే పూర్వ పరస్వరాలకు పరస్వరం ఏకాదేశం కావడం అని తెలుసుకున్నాం. ఈవిధంగా తప్పకుండా జరిగే సంధిని **నిత్యం** అంటారు.

## నిషేధం

**కింది వాక్యాలను చదవండి. గీతగీసిన పదాలను పరిశీలించండి.**



1. కొత్త బట్టలు మాయమ్మ ఇచ్చింది.
2. మాయయ్య వ్యవసాయం చేస్తున్నాడు.
3. ఓయమ్మ! నీ కుమారుడు అల్లరి పిల్లవాడు.
4. రాముని దూతయితడు.
5. మాయిల్లు గాంధీనగర్ లో ఉంది.

**కింది పదాలను విడదీయండి. సంధి జరగని విధానాన్ని గమనించండి.**

ఉదా: మాయమ్మ = మా + అమ్మ

1. మాయయ్య = ________ + ________
2. ఓయమ్మ = ________ + ________
3. దూతయితడు = ________ + ________
4. మాయిల్లు = ________ + ________

పూర్వ స్వరంగా 'ఆ' అనే అచ్చు ఉంది. పర స్వరంగా 'అ' ఉన్నప్పటికీ వాటి మధ్య సంధి జరగలేదు. అప్పుడు ఆ రెండు స్వరాల మధ్యన అదనంగా 'య్' వచ్చి చేరింది. ఈవిధంగా సంధి జరగని స్థితిని **'నిషేధం'** అంటారు.

## వైకల్పికం

**కింది వాక్యాలను గమనించండి. గీత గీసిన పదాలను గుర్తించండి.**

1. ప్రతి ఒక్కరికి మంచి మనసైన మిత్రుడు ఉండాలి.
2. మా మేనత్త చాలా మంచిది.



www.apteachers.in

3. గంపలతో పూలెత్తవలెను.

4. హరి! మీరు ఏమంటిరి

**విడదీసిన పదాలను కలిపి రాయండి.**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| ఉదా: | మనసు | + | ఐన | = | మనసైన, | మనసయైన |
| 1. | మేన | + | అత్త | = | ________ | ________ |
| 2. | పూలు | + | ఎత్తి | = | ________ | ________ |
| 3. | ఏమి | + | అంటిరి | = | ________ | ________ |

పై ఉదాహరణలో సంధి ఒకసారి నిత్యంగా మరొకసారి నిషేధంగా జరుగుతుంది. అనగా ఒకచోట ఒకసారి వ్యాకరణకార్యం ప్రవర్తించి మరొకసారి ప్రవర్తించక పోవడం ఉంటుంది. ఇలా జరిగే విధానాన్ని **వైకల్పికం** అంటారు.

## బహుళం

**కింది వాక్యాలను గమనించండి. గీతగీసిన పదాలను విడదీయండి.**

1. మా పెద్దన్న మామిడి పండు తిన్నాడు.
2. మా వదిన పుట్టినిల్లు నెల్లూరు.
3. నేను వేసవి సెలవుల్లో మా మేనత్త ఇంటికి వెళ్ళాను. మేనయత్త ప్రేమగా చూసింది.
4. నేను నిద్రలో ఒకానొక సమయంలో ఉలిక్కిపడతాను.

**కింది పదాలను విడదీయండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఉదా: | మనమున్నాము | = | మనము | + | ఉన్నాము |
| 1. | పెద్దన్న | = | ________ | + | ________ |
| 2. | పుట్టినిల్లు | = | ________ | + | ________ |
| 3. | మేనత్త, మేనయత్త | = | ________ | + | ________ |
| 4. | ఒకానొక | = | ________ | + | ________ |

పై ఉదాహరణలను గమనించండి. అన్ని రూపాలలోను పూర్వస్వరంగా 'అ' పరస్వరంగా అచ్చు ఉన్నప్పటికీ సంధికార్యం కొన్నిచోట్ల నిత్యంగా, కొన్నిచోట్ల నిషేధంగా, కొన్నిచోట్ల వైకల్పికంగా, కొన్నిచోట్ల అన్యవిధంగా జరిగింది. ఇలా జరిగితే దానిని బహుళం అంటారు.



www.apteachers.in

## తృతీయా విభక్తి

**కింది పట్టికను గమనించండి.**

| | | | |
|---|---|---|---|
| 1. | బోయవాడు బాణం | | పక్షిని కొట్టాడు. |
| 2. | దేవుని భక్తి శ్రద్ధల | | పూజించాడు. |
| 3. | వాల్మీకి 24 వేల శ్లోకాల | తో | రామాయణం రచించాడు. |
| 4. | కుశలవులు సప్తస్వరాల | | పాట పాడారు. |

**వాక్య రూపంలో రాయండి.**

ఉదా : బోయవాడు బాణంతో పక్షిని కొట్టాడు.

1. ______________________________

2. ______________________________

3. ______________________________

పై వాక్యాలలో 'తో' అనే ప్రత్యయం వాక్యాలను అర్థవంతంగా మార్చింది. వాక్యం లోని పదాల మధ్య చేరే చేతన్, చేన్, తోడన్, తోన్, అనే ప్రత్యయాలను తృతీయా విభక్తి అంటారు. సాధారణంగా కారణాన్ని, ఉపయోగాన్ని, సాధనాన్ని గురించి చెప్పే సందర్భంలో 'తృతీయా విభక్తి'ని ఉపయోగిస్తారు.

**ఈ) కింది సమాసపదాలను విగ్రహ వాక్యాలుగా రాయండి.**

ఉదా: యశోద మేను = యశోద యొక్క మేను

1 చిన్ని శిశువు =

______________________________

2. వేషభూషణములు =

______________________________

3. పెద్దపొట్ట =

______________________________

4. చింతకాయలు =

______________________________

**ఋ) కింది పదాలను విడదీయండి.**

ఉదా: వెన్నదిన్న = వెన్న + తిన్న

1. వేంకటాద్రి = __________ + __________

2. తూగేటి = __________ + __________

3. లోకములెల్ల = __________ + __________



www.apteachers.in

## చమత్కార పద్యం

| | |
|---|---|
| యోధెవ్వడు కురుబలమున? | **భావం:** కౌరవసైన్యంలోయోధుడెవరు? |
| మాధవ సఖుడేమి యెక్కి మరి తిరుగాడున్? | శివుడు ఏ వాహనాన్ని ఎక్కి తిరుగుతాడు? |
| సాధించెనెవని రాముడు? | రాముడు ఎవరిపై విజయాన్ని సాధించాడు? |
| రాధేయుడు నందినెక్కి రావణుగెల్చెన్. | కర్ణుడు, నందినెక్కి, రావణాసురుని గెల్చాడు. |

(పై మూడు పాదాలలోని ప్రశ్నలకు సమాధానం చివరి పాదంలోనే ఉంది.)

## ప్రాజెక్టుపని

1. అన్నమయ్య కీర్తనలను మరి కొన్ని సేకరించండి. వాటిని చార్టుమీద రాసి ప్రదర్శించండి.
2. త్యాగయ్య కీర్తనలను సేకరించండి. వాటిని చార్టుమీద రాసి ప్రదర్శించండి.

## మీకు తెలుసా?

**చతుర్దశ భువనాలు** : 14 లోకాలు (సప్త అధో లోకాలు – 7, సప్త ఊర్ధ్వ లోకాలు – 7)

**సప్త అధో లోకాలు** : 1. అతలం 2. వితలం 3.సుతలం 4. తలాతలం 5. రసాతలం 6. మహాతలం 7. పాతాళం

**సప్త ఊర్ధ్వ లోకాలు** : 1. భూలోకం 2. భువర్లోకం 3. సువర్లోకం 4. మహర్లోకం 5. జనోలోకం 6. తపోలోకం 7. సత్యలోకం

## నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1. | చిన్ని శిశువు గేయాన్ని భావయుక్తంగా, రాగయుక్తంగా పాడగలను. | ఔను / కాదు |
| 2. | కీర్తనలోని భావాలను, సొంత మాటలలో చెప్పగలను. | ఔను / కాదు |
| 3. | కీర్తనలోని పదాలను సొంతవాక్యాలలో ఉపయోగించగలను. | ఔను / కాదు |
| 4. | చిన్నపిల్లల చేష్టలను గురించి రాయగలను. | ఔను / కాదు |

## ఉపాధ్యాయులకు సూచనలు

1. అన్నమయ్య సంకీర్తనలను సేకరించండి. వాటిని వినండి.
2. అన్నమయ్య జీవితం గురించి తెలుసుకోండి.
3. అన్నమయ్య సంకీర్తనలను పాడే విధానాన్ని విద్యార్థులకు తెలపండి.

R2T3F9




www.apteachers.in

చదవండి - ఆనందించండి

# సత్యవ్రతం

"నారాయణ ! నారాయణ ! అని ఉచ్చరిస్తుంటావు. ఎవరీ నారాయణుడు ? ఎక్కడ ఉంటాడు ? అతని గుణాలు ఏమిటి? ఏమి చేయగలడు వాడు" అని హిరణ్యకశిపుడు తన పుత్రుణ్ణి అడిగాడు. 'తండ్రీ ! నారాయణుడంటే ఈశ్వరుడు, సృష్టికర్త, సర్వశక్తిమంతుడు అన్నాడు ప్రహ్లాదుడు. 'చాలించు నీ ప్రలాపం' తండ్రికి కోపం వచ్చింది. 'లేదు తండ్రీ! ఇది సత్యం. ఆయన సర్వ వ్యాపకుడు, సర్వజ్ఞుడు, సర్వశక్తి మంతుడు'.



'నేనే సర్వశక్తిమంతుణ్ణి మూర్ఖుడా! నేనే ఈశ్వరుణ్ణి. నారాయణ, నారాయణ అనే జపం మాని ఇకనుండి నీవు నా నామాన్ని జపించాలి. తెలిసిందా!' 'లేదు..., మీరు నాకు తండ్రి..., పూజ్యులు' కాని నేను మీ నామాన్ని జపించలేను. మిమ్మల్ని తండ్రిగా గౌరవించగలను' అన్నాడు ప్రహ్లాదుడు.

రాజైన హిరణ్యకశిపుడు ప్రహ్లాదుణ్ణి కష్టాలకు లోనుచేసి చంపవలసినదిగా మంత్రిగారిని ఆదేశించాడు. ప్రహ్లాదుణ్ణి సముద్రంలో ముంచారు. కొండపై నుండి క్రిందకు త్రోశారు. కాని ప్రహ్లాదునికి ఏమీ కాలేదు. హోలికాదేవి ప్రహ్లాదుని తీసుకొని అగ్నిలో దూకింది. ఆమె అగ్నిలో దూకి భస్మం అయింది. కాని ప్రహ్లాదుడు క్షేమంగా ఉన్నాడు. చివరికి మళ్లీ ప్రహ్లాదునికి నచ్చచెప్పాలని ప్రయత్నించారు. కాని అతను అంగీకరించలేదు. అతని నోటినుండి కేవలం 'నారాయణ! నారాయణ ! అనే మాటలు మాత్రమే వస్తున్నాయి. అప్పుడు హిరణ్యకశిపుడు 'ఈ స్థంభంలో నారాయుణ్ణి చూపించగలవా?' అని ప్రహ్లాదుణ్ణి ప్రశ్నించాడు.

'తండ్రీ! నారాయణుడు ఇందు గలడు, అందు లేడు అనే సందేహం వద్దు. అంతటా వ్యాపించి ఉంటాడు' అని చెప్పాడు. వెంటనే హిరణ్యకశిపుడు తన గదతో ఆ స్థంభాన్ని గట్టిగా కొట్టాడు. అందులో నుండి నృసింహస్వామి ప్రత్యక్షమైనాడు. ఆయన ప్రహ్లాదుని తండ్రియైన హిరణ్యకశిపుని వధించాడు. భక్తుడైన ప్రహ్లాదుణ్ణి ఆశీర్వదించి వరం ఇచ్చాడు. 'నీవు తేజశ్శాలివి అవుతావు, మహాత్ముడివి అవుతావు. విద్వాంసుడవు అవుతావు' ఇలా చెప్పి ఆయన అంతర్థానమైనాడు. ప్రహ్లాదుడు ధన్యుడు. అతని హరిభక్తి ధన్యం.

ఆంధ్రుడై జన్మించుట ఆంధ్రభాష మాట్లాడుట ఎన్నో జన్మల తపఃఫలం - అప్పయ్య దీక్షితులు




www.apteachers.in



# 4 మఱ్ఱిచెట్టు

X1W5X5

## వినడం - ఆలోచించి మాట్లాడడం



1. చిత్రాన్ని గమనించండి. మాట్లాడండి.

**ఉద్దేశం:** నిత్యం మన పరిసరాలలో చెట్లు, జంతువులు, పక్షులు వంటి మూగజీవులను చూస్తుంటాం. వాటికి కూడా కొన్ని ఆలోచనలు - అనుభవాలు - అనుభూతులు ఉంటాయి. వాటిని అవి తమ మాటల్లో వివరిస్తే ఎలా ఉంటుందో చెప్పడమే ఈ పాఠం ఉద్దేశం.

### కవి పరిచయం



### త్రిపురనేని గోపీచంద్

**(08.09.1910 - 02.11.1962)**

త్రిపురనేని గోపీచంద్ కృష్ణాజిల్లా అంగలూరు గ్రామంలో జన్మించారు. తండ్రి త్రిపురనేని రామస్వామి. తల్లి పున్నమాంబ. ధర్మవడ్డీ, మమకారం, తండ్రులు కొడుకులు, మాకు ఉన్నాయి స్వగతాలు, పోస్టు చేయని ఉత్తరాలు వంటి రచనలు చేశారు. వీరి 'పండిత పరమేశ్వర శాస్త్రి వీలునామా' అనే రచనకు కేంద్ర సాహిత్య అకాడమి బహుమతి లభించింది.



www.apteachers.in

# మఱ్ఱిచెట్టు

నేనిప్పుడే చెరువుగట్టుమీద మొద్దునై పడిఉన్నాను. నా మొదలు రంపంతో కోసి పైభాగాన్నంతా కట్టెల క్రింద కొట్టారు. పది పన్నెండు కుటుంబాలవాళ్ళు ఆ కట్టెలను లాట్ల క్రింద పంచుకున్నారు. కొన్నిలాట్లు అమ్మి వేశారు. వాళ్ళు నన్ను ముక్కలక్రింద నరకటంలో లభించే లాభాన్నే చూచుకున్నారు కాని, ఒక జీవిని యిట్టే నాశనం చేస్తున్నామే–అని ఆలోచించలేదు.

నేను పుట్టినప్పటి నుంచీ ఈ చెరువు గట్టునే ఉన్నాను. ఈ చెరువుగట్టునే పుట్టాను కూడా. నేను పెరిగి పెద్దదాన్నయిన తరువాత ఊళ్లో రైతులందరూ నా క్రింద కూర్చునే కబుర్లు చెప్పుకుంటూ, ముఖమార్జన చేసేవారు. ఈవూళ్లో యెవరికీ తెలియని సంగతులన్నీ నాకు తెలుసు. ఎవరికివారు తామే ఉన్నామనుకొని చెప్పుకొనే రహస్యాలన్నీ యెంత వొద్దనుకున్నా నా చెవిలో పడుతుండేవి. నేను ఆ రహస్యాలను మనసులో పెట్టుకుని వుండేదాన్నే గాని, ఏ పరిస్థితుల్లోనూ మరొకరి చెవిని పడనిచ్చేదాన్ని కాదు.



పనులులేని రోజుల్లో గ్రామస్థులకు నేనే ఆశ్రయం. కలిసి కబుర్లు చెప్పుకోడానికి, కాలక్షేపానికి, పట్టణాల్లో పెద్ద పెద్దక్లబ్బులు వుంటాయని నేను విన్నాను. ఈ మధ్య మా గ్రామంలోని కుర్రకారు యెక్కువమంది పట్టణానికి వెళ్ళి రావటం మొదలు పెట్టారు. కొంతమంది చదువునెపంతో అక్కడే వుంటున్నారు. బడి ఉన్నంతకాలం అక్కడే వుండి, సెలవులకు ఇండ్లకు వస్తూండేవారు. క్లబ్బు సంగతి వాళ్ళు చెప్పుకుంటూ వుంటే నేను విన్నాను. ఆ క్లబ్బులో మంచి ఆటలుంటాయట. పెద్ద పెద్ద వాళ్ళందరూ ఒస్తూ వుంటారట. ప్రపంచంలో జరిగే సంగతులన్నీ అక్కడకు వెళ్ళేవాళ్ళకు తెలుస్తూంటాయట. అక్కడ గాలికోసం పెద్ద పెద్ద ఫానులుంటాయట. వాళ్ళ మాటలు వింటూవుంటే వాళ్ళ అమాయకత్వానికి



www.apteachers.in

నాకు నవ్వువచ్చేది. క్లబ్బును గురించి యెందుకింత గొప్పగా చెప్పుకుంటారా – అని విస్తుపోయేదాన్ని.



ఆ క్లబ్బులు చేసేపని తరతరాల నుంచీ నేను చేస్తున్నపనే. పిల్లలు, పెద్దలూ అందరూ కాల క్షేపానికి నా దగ్గరకు వచ్చేవాళ్ళు. నా నీడలో కూర్చుని అనేక విషయాలు చెప్పుకుంటూ వుండేవారు. పులిజూదం మొదలయిన ఆటలు యెన్నో ఆడుకుంటూ వుండేవారు. నేను వారికి శ్రమ కలగ కుండా గాలివీస్తూ వుండేదాన్ని. దాహమయితే చెరువులో నీళ్ళు దోసిళ్ళతో త్రాగి మళ్ళీ వచ్చి నా నీడను కూర్చొని విశ్రాంతి తీసుకుంటూ వుండేవారు. నా నీడనూ గాలిని అలవాటు పడినవాళ్ళు యింట్లో ఒక్కక్షణం వుండేవారు కాదంటే మీరు నామాట నిస్సంకోచంగా నమ్మవచ్చు.

ఇక క్రొత్తగా ఈ క్లబ్బులు వచ్చి చేస్తున్నదేమిటో! నేను వాళ్ళ కంటికి అలవాటైపోయినదాన్ని, పైగా ఆశ్రయం యిచ్చినందుకు వాళ్ళను నేనేమి అర్థించను. వాళ్ళతో దమ్మిడీ ఖర్చు పెట్టించను. అందువల్ల నేనంటే వాళ్ళకు విలువలేకుండా పోయింది. దీనికి తగినట్టు యీ కాలం కుర్రకారు, చీటికీ మాటికీ పట్టణంపోయి, ఎక్కువ కాలం అక్కడే గడుపుతున్నారు. అందువల్ల నావంటి వాళ్ళమీద వాళ్ళదృష్టి పడటంలేదు.

నిజానికి, సహజంగా నాకున్న అపేక్షవల్లగాని, ఈ గ్రామస్థులను ఆదరణగా చూడవలసిన అపేక్షలేదు. అంటే నే వారికి ఏ విధంగానూ ఋణపడిలేను – నేను వొకరు నాటగా మొలిచినదాన్ని కాదు. ఎవరో దయదలచి ఇంత ఎరువూ నీరూ పొయ్యగా పెరిగిన దానినికాదు. ఏ గాలికో, విత్తుగా వుండగా, కొట్టుకువచ్చి ఈ చెరువుగట్టు మీద పడివుంటాను, ఏ కాకిముక్కు నుండో జారిపడివుంటాను. ఎక్కువగా ఊహలేని ఆ చిన్నతనంలో ఏం జరిగిందో ఇదమిద్ధమని చెప్పలేను గాని, నేను నా బ్రతుకు ఎప్పుడూ ఎవ్వరిమీదా ఆధారపడలేదని నాకు స్పష్టంగా జ్ఞాపకం వుంది.

ఒకరిమీద ఆధారపడవలసిన అవుసరం నాకేమి ఉంది! నాకు కావలసింది ఏమంత గనుక! నేను పడిన భూప్రదేశంలో వున్న సత్తువే నాకు చాలు. అప్పుడప్పుడూ పడే వర్షపు జల్లులూ, భూమిలో వున్న నిమ్మేచాలు నాకు. కాస్త పెరిగి పెద్దదాన్నయిన తరువాత నా వేళ్ళే నాకు కావలసిన ఆహారాన్ని సమకూర్చి పెట్టినై. మనుష్యుల్లో జరుగుతున్నట్లు నేను బ్రతకటానికి మరొకరిని కష్టపెట్టవలసిన అవసరం నాకు లేదు. ఎవ్వరికీ కించిత్ నష్టం కలిగించకుండా నేను బ్రతుకగలను.

నా బ్రతుకులో స్వార్థంలేదు. నేను యేదికోరీ బ్రతకటంలేదు. నాకేదైనా కోరికవుంటే వీలైనంతవరకు యితరులకు సహాయపడటమే ఆ కోరిక. ఈ కోరిక కూడా నేను తెచ్చిపెట్టుకుంది కాదు. నా స్వభావంలో వుంది.

నా నీడన మనుష్యులు చల్లదనాన్ని అనుభవిస్తూ విశ్రాంతిని పొందుతూ వుండగా నాపైన కొమ్మల్లో రకరకాల పక్షులు గూళ్ళుకట్టుకొని కాపురం చేస్తూ వుండేవి. అవీ నావంటివే. వాటికి స్వార్థం అనేది లేదు. బ్రతుకులోవున్న ఆనందం కోసం ఒకరిని యిబ్బంది పెట్టకుండా బ్రతుకుతున్న నిస్వార్థజీవులు అవి.



www.apteachers.in

ఒక్కొక్కప్పుడు అటువంటివాటిని కూడా యిబ్బంది పెడుతుండేవారు, మానవులం అనుకునేవారు. అవి తమమీద రెట్టలు వేస్తున్నవనే నెపంతో, రాళ్ళు విసిరి నా ఆశ్రయం నుంచి వాటిని వెళ్ళ గొట్టటానికి ప్రయత్నిస్తూ వుండేవారు. అప్పుడు భయపడిపోయి అవిచేసేగోల వినటానికి నాకు హృదయవిదారకంగా వుండేది. ఒక ప్రక్క వాళ్ళ దెబ్బలను భరించలేక, వేరొకప్రక్క గూళ్ళల్లో వున్న పిల్లలను విడిచిపెట్టి వెళ్ళలేక గుండెలు అవిసిపోయేటట్టు అరుస్తూ రెక్కలు కొట్టుకుంటూ గూళ్ళచుట్టూ ఎగురుతుండేవి. అవి అల్లాడిపోతుంటే రాళ్ళువిసిరే మానవులకు ఆనందంగా వుండేది. ఇతర జీవులబాధ అందులో యితరులకేమాత్రం అపకారం తల పెట్టని జీవులబాధ, గొప్పవాళ్ళు అనుకునే మానవులకు యెట్లా ఆనందం కలిగిస్తూవుందో నాకు అర్థం అయ్యేదికాదు. ముక్కుమీద వేలువేసుకుని చూస్తూ వుండేదానిని.

అటువంటి సమయాల్లో క్రిందవున్న మనుష్యులను, వాళ్ళు చేస్తున్న ఘోరాపచారం తెలియజేసి, మందలించాలని అనిపించేది. కాని మానవులు ఆనాటికే ప్రకృతిలో సహజంగా జీవిస్తున్న ప్రాణి కోటి అభిప్రాయాలను అర్థంచేసుకోలేని స్థితికి దిగజారివున్నారు. ఇక వాళ్ళకు చెప్పుకునేదిఎట్లా?

ఈ మానవులు నా నీడను కూర్చుని అస్తమానం హక్కులసంగతి మాట్లాడుకుంటూ వుండేవారు. అటువంటప్పుడు నా కొమ్మలను ఆశ్రయించుకొని బ్రతుకుతున్న పక్షులను బాధించే హక్కు వీరికి ఎవ్వరిచ్చారో! నా నీడన కూర్చొని కబుర్లు చెప్పుకొనే హక్కు వీరికి వున్నప్పుడు, నా చెట్ల కొమ్మలమీద గూళ్ళు కట్టుకొని నివసించే హక్కు పక్షులకు ఎందుకు లేదు? అసలు ఇంతకీ నా హక్కు మాటేమిటి? నన్నడిగే, వాళ్ళు నా క్రింద కూర్చున్నారంటారా?

అవి రెట్టలు వేస్తున్నవంటారా? నా వొడిలో కూర్చుని వీళ్ళు వూసే ఉమ్ముల మాటేమిటి? వాళ్ళు చేసే అనాకారపు పనులు వాళ్ళకు పట్టవు. వీళ్ళు పగలు పెద్దమనుష్యులుగానీ, రాత్రిళ్ళు చీకటిలో దూరం వెళ్ళ టానికి భయపడి, నా చుట్టు ప్రక్కల ఇండ్లవాళ్ళు నా క్రింద అందరూ కూర్చునేచోట చేసే కశ్మలం సంగ తేమిటి? రెట్టను వేసిన పక్షులమీదకు రాళ్ళు రువ్వేటప్పుడు ఆ సంగతులు వాళ్ళకి జ్ఞాపకంరావు.

నా కొమ్మల్లో మిగిలిన పక్షులతో పాటు వొక కాకికూడా గూడుకట్టుకొని వుంది. సాధారణంగా కాకులు మిగిలిన పక్షులతో కలిసివుండవు. ఎందుకనో ఈ కాకి నా అండన జేరింది. మిగిలిన పక్షులకుమల్లేకాక, కాకులకు మానవ సంపర్కం ఎక్కువగా ఉంటుంది. అవి మానవుల ఇండ్లలోనే ఎంగిళ్ళుతింటూ ఎండబోసినవి దొంగిలిస్తూ తిరుగుతూ వుంటవి. అందువల్ల ఆ కాకికి మనుష్యుల లక్షణాలు కొన్ని పట్టుబడ్డవి. దానికి మనిషికి వుండే కసివుండేది. మనుష్యులు అనవసరంగా నా మీద గూళ్ళు కట్టుకొనివున్న పక్షులను హింసించటం సహించలేక అది వొక పని మొదలు పెట్టింది. ఏ మనిషి నా క్రిందకూర్చుని గొప్పగా ఉత్సాహంగా మాట్లాడుతూ వుంటాడో, గురిచూచి అతని మీద తక్కిన రెట్టవేసి, ఎగిరిపోయేది. గొప్పగా మాట్లాడుతున్న ఆ వ్యక్తిముఖం అప్పుడు చూడవలసిందే. అతని కంగారు చూచి మిగిలిన మానవులంతా గుక్కలువట్టి నవ్వేవారు. ఆ కాకి పనికి నాకూ నవ్వు వచ్చేది.

కాని ఆ కాకిమీద పుట్టిన కసిని మానవులు ఇతర పక్షులమీద తీర్చుకోవటానికి ప్రయత్నించేటప్పటికి నా హృదయం ద్రవించుకుపోయేది. రెట్టవేసిన ఆ కాకికి వీళ్ళకీ భేదం ఏమిటా అని ఆలోచించ బుద్ధి అయ్యేది. నన్నాశ్రయించుకున్న పక్షులు మానవులవల్ల ఈ కష్టాలకే కాదు, ఇంతకంటే భయంకరమైన కష్టాలకు కూడా గురి అవుతూవుండేవి. అయితే ఈ కష్టాలు నిత్యం జరిగేవి అయితే అవి ఏటికి కోటికి జరుగుతుండేవి. ఏనాడూ మరుపుకు రానంత జ్ఞాపకం వొస్తే హృదయం ముక్కలయ్యేంత దారుణమైనవి అవి.



www.apteachers.in

ఒకరోజు పిట్టలు కొట్టేవా డొకడు నా పరిసర ప్రాంతాల్లో తిరగడం మేమంతా చూశాం. గాలిని బట్టే అటువంటి వాళ్ళని మేం పసిగట్టగలం. గాలి మాకు నేస్తం. అపాయాన్ని ముందుగానే తన అలలమీద మోసుకువచ్చి మా చెవుల్లో ఊదిపోతూ ఉండేవాడు.

పిట్టలు కొట్టేవాడు వస్తున్నాడని పక్షులన్నీ తెలుసుకున్నాయి. కొన్ని పక్షులు భయంతో లేచిపోయినై. వాటిల్లో ఎక్కువ మొగపక్షులే! మిగిలిన పిల్లలు లేని ఆడపక్షులు, పిల్లలున్న ఆడపక్షులు, పిల్లలను విడిచి వెళ్ళలేక బయటకు కనబడకుండా గూళ్ళల్లోనే కూర్చున్నాయి. పిల్లలను దగ్గరకు జేర్చుకొని, ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని కూర్చు న్నాయి! పిట్టలుపట్టేవాడికి గూటిని పొడిచే ఆచారం వున్నదని వాటికి తెలుసు.

ఒక పక్షిమాత్రం భయంతో గూటి దాక వెళ్ళలేక నా కొమ్మ అంటిపెట్టుకు కూర్చుంది. ఆ కొమ్మన ఆకులు కూడా వున్నయి. పిట్టలు కొట్టేవాడు క్రిందా, తాను కొమ్మపైనా, ప్రక్కన నా ఆకులూ వున్నాయి. కనుక అతనికి కనపడననుకుంది పాపం ఆ పక్షి. నేనుకూడా దగ్గరలోవున్న ఆకులతో ఆమెను కప్పటానికి ప్రయత్నించాను. కాని పిట్టలు కొట్టేవాడు ఆ పక్షిని చూడనే చూశాడు. ఆ పక్షిని అంటుకొని పడివున్న నాకొమ్మ చిన్నది. ఆ పక్షి కొంచెం పెద్దది, దాని పొట్టలో కొద్దిభాగం కొమ్మను మించి వచ్చింది. పిట్టలు కొట్టేవాని చేతులలో కొనకు పదునైన బాకుకట్టిన వొక పెద్ద వాసాంవున్నది. ఆ వాసాన్ని పైకెత్తి దాని కొననవున్న బాకుతో క్రింద కనబడుతున్న ఆ పక్షి కడుపును పొడిచాడు. ఆ పక్షి కేరుమని అరిచింది. ఆ బాకు దాని కడుపులోకి దిగబడిపోయింది. వాసాన్ని దింపి బాకున నిలచివున్న పిట్టను వొదిలించుకుని సంచిలో వేసుకొని వెళ్ళిపోయాడు, ఆ పిట్టలవాడు.

ఇదంతా చూస్తూ నిలబడిపోయాను నేను. ఏంచెయ్యను? ఇతని గొంతు నులమటానికి భగవంతుడు నాకు చేతులనివ్వలేదు. నన్ను నేను పెళ్ళగించుకొని, అతనిమీద పడదామనుకున్నాను. ఆ ప్రయత్నంలో నేను మరణిస్తే మాత్రం ఏం? కాని నేను స్పృహలోకి వచ్చేటప్పటికే అతను దాటిపోయాడు.

మానవుల్లో మంచివాళ్ళు లేరనికాదు నా ఉద్దేశం. మంచివాళ్ళే లేకపోతే ఈ లోకం యింకా యెందుకు నిలిచి ఉంటుంది? మానవుల్లో ఎక్కువమంది మంచివాళ్ళే. అయితే వాళ్ళకు మాబోటి వాళ్ళ బాధలను గ్రహించే స్పృహ తగ్గిపోయింది. తాము ఏదో ఒక విధంగా బ్రతకడమే ముఖ్యమైంది.

బ్రతకటానికి ఇన్ని ఘోరాలు చెయ్యాలా? యితర జీవులను ఇంత నిర్ధాక్షిణ్యంగా తమ పొట్టను పెట్టుకోవాలా? ఏ ఆకూ దుంపలు తింటే సరిపోదు? కాని యిప్పటి కుర్రవాళ్లు అలా అనుకున్నట్లు కనపడదు. వాళ్ళతో పాటు మాకూ ఈ ప్రపంచంలో బ్రతికే హక్కున్నదనీ, అందరం బ్రతికితేనే ఈ ప్రపంచం అందమనీ, వాళ్ళు అనుకొన్నట్లు కనపడదు.

ఇదివరకు ఎవ్వరైనా మా మీదకు రాళ్ళు విసిరితే "ఎందుకురా దాన్నట్లా కొడతావ్" అనేవారు. తెలియని వాళ్ళు మా కొమ్మలను విరిస్తే "పచ్చనిచెట్టుని విరిస్తే పాపంరా" అనేవారు. మొక్కలను పీకితే "కళ్ళుపోతై" అనేవారు. ఇప్పుడు అటువంటి మాటలు ఎక్కడా వినపడటంలేదు. రోజులలా మారినై. మానవుల దృష్టి మారిపోయింది.

ఇటీవల నరసింహులు అనే యువకుడు మా గ్రామం పంచాయితీ ప్రెసిడెంట్ అయ్యాడు. ఆతనిని నేను చిన్నప్పటినుంచీ ఎరుగుదును - నిన్న మొన్నటివరకూ ఆగతాయితనంగా తిరుగుతుండేవాడు. ఈ చెర్లోనే ఈదులాడుతుండేవాడు. నన్నెక్కి నాకొమ్మలను అనవసరంగా విరిచిపారవేస్తూవుండేవాడు. గోలచేసి గూళ్ళలోని పక్షులను



www.apteachers.in

బయటకు తోలుతుండేవాడు. మరీ చిన్నప్పుడు బడికి వెళ్ళకుండా పలకా, పుస్తకాలు పట్టుకొని నా తొర్రలో దాక్కునేవాడు. తనలాంటి వాళ్ళనే ఇంకా నలుగుర్ని పోగుచేసి నా ఊడలు పట్టుకొని ఉయ్యాల లూగుతుండేవాడు.

ఆ నరసింహులు యిప్పుడు పంచాయితీ ప్రెసిడెంట్ అయ్యాడు. అతను ఆ ఉద్యోగంలోకి వచ్చినందుకు నేను చాలా సంతోషించాను. ఎందుకంటే అతను ఎన్ని ఆగతాయిపనులు చేసినా అతనంటే నాకు యిష్టంగానే వుండేది.

ప్రెసిడెంట్ అయినరోజు సాయం కాలమే పదిమంది గ్రామ పెద్దలను వెంట పెట్టుకుని నా దగ్గరకు వచ్చాడు. అప్పుడే గ్రామస్తులు అతనికి సన్మానం చేసినట్టున్నారు – కొత్తబట్టలు ధరించి చూడముచ్చటగా వున్నాడు. తనకు గౌరవ పదవి లభించగానే మాకున్న పరిచయాన్ని పురస్కరించుకొని నన్ను చూడటానికి వచ్చాడనుకొని నేను చాలా సంతోషించాను.

కాని అతను అందుకు రాలేదు. పంచాయితీ ప్రెసిడెంట్ అవటంతో అతనికి యీ చెరువు మీదా, ఈ చెరువు చుట్టూవున్న మామీదా హక్కు ఏర్పడింది, ఆ హక్కు అమలులో పెట్టటానికి వచ్చాడు. ప్రక్కన వున్న వానితో "ఈ చెట్లన్నీ అనవసరం. వీటి వల్ల చెరువుగట్టు పాడవుతూవుంది. చెర్లో నీరు పాడవుతూ వుంది. వీటిని వేలం వేయించి కొట్టించివేస్తే పంచాయితీకి కొంత డబ్బుకూడా వొస్తుంది. అంతగా అవసరం అనుకుంటే చిన్న పార్కు వంటిది వేయించుకోవచ్చు. సర్వీచెట్లు వేయిస్తే త్వరగా అక్కరకు వస్తాయి. అమ్ముకుంటే ధరా బాగా పలుకుతుంది" అన్నాడు. అంతా నిజమేనంటే నిజమే అన్నారు. అతని అభ్యుదయ పంథాకు జోహారులు అర్పించారు.

అతని మాటలువింటే నాకు గుండె చెరువయింది; చావటానికి భయపడి కాదు. చావంటే మా జాతికి భయమే లేదు. నా గుండె చెరువయింది, అతని నిర్లక్ష్యానికి. మా ఉద్దేశాలను మేము మానవులకుమల్లే పైకిచెప్పుకోకపోయినా, మాకూ ప్రాణం అనేది వుంటుందని – నాతో యింత పరిచయం వున్న అతనికి తట్టకపోవటం నాకు ఆశ్చర్యం వేసింది. మాకు ప్రారంభం లేకపోతే మేము ఎలా పెరుగుతున్నాం అనుకున్నారు.


మేము నీడనివ్వటంమాట అటుంచి ఈ చెరువుగట్టు యిన్నేళ్ళనుంచీ వర్షానికి కరిగిపోకుండా ఉన్నదంటే దానికి కారణం భూమిలోకి మా వేళ్ళు అల్లు కోవటమే! ఈ సంగతి అతనికి తెలిసినట్లు లేదు. మా పాలూ మా కాయలూ యెన్నో జబ్బులను నయంచేస్తవి. ఈ సంగతి అతనికి తెలిసినట్లులేదు. ఊళ్ళో బీదవాళ్లు ఎంతమందో, నా ఆకులతో విస్తర్లు కుట్టుకొని భోజనాలు చేస్తున్నారు. ఈ సంగతి అతనికి తెలిసినట్లు లేదు. నేనుపోతే నామీద నివసించే ఈ పక్షులన్నీ ఏం కావాలని? నా వేళ్ళను పొయ్యిగా చేసుకొని వంటలు చేసుకునే బీదవాళ్ళంతా యేంకావాలి? అన్నిటికన్నా ముఖ్యంగా మా ప్రాణాలూ అతని ప్రాణాలు వంటివే గదా? మా ప్రాణాలు తియ్యటానికి అతనికేం హక్కుంది. ఎవ్వరు బ్రతకటానికి అర్హులో యెవ్వరు గాదో నిర్ణయించటానికి అర్హుడు తానా?

అయితే అతనిని ఎవ్వరు ఆపగలరు? పంచాయితీ బోర్డు ప్రెసిడెంట్ అవటంతో మా ప్రాణాలు అతని చేతుల్లోకి వెళ్ళినై. జీవకోటిని హింసించే అధికారం అతనికి వచ్చింది. త్వరగా మా ప్రాణాలు తీసి తనేదో ఘనకార్యం సాధించినట్లు గ్రామస్థులకు కనబడాలనుకున్నాడతను.

మరునాడే వడ్రంగులను వెంటబెట్టుకొని వచ్చాడతను. వాళ్ళు ముందు నా ఊడలను కోసి నా ఆధారాన్ని తప్పించారు. తరువాత నా కొమ్మలను నరికి నన్ను బోసిదాన్ని చేశారు. తరువాత నన్నే మొదట్లో కోసి వేశారు. నా



www.apteachers.in



పైభాగం కుప్పమాదిరిగా కూలింది. ప్రస్తుతం నేను వొక మొండెమయి ఉన్నాను. అంటే, నా మొదలు మాత్రమే వుంది, ఈ పని జరిగి నాలుగైదు రోజులైంది. మరునాడే నన్ను సమూలంగా త్రవ్వి వేస్తారు, అనుకున్నా గాని ఎందుకనో ఆ పని జరుగలేదు. సరే, విచారిస్తూ ఊరికేకూర్చోవటం ఎందుకని నేను చిగర్చటానికి ప్రయత్నిస్తున్నాను. కాని మనస్సులో అతను నన్ను మొండెంతో విడిచి పెట్టడని తెలుసు. కట్టెలు కాగలననే ఆశతో నన్ను కుళ్ళగించివేస్తాడని తెలుసు. తెలిసీ నా పని నేను చెయ్యాలనే ఉద్దేశం. చిగర్చటానికి ప్రయత్నిస్తున్నాను. ఒకవేళ అతను నా సంగతి పట్టించుకోకపోయినా పెరిగి పెద్దదాన్నయ్యేదెప్పుడు? ఈ మానవులు యెందుకు యింత క్రూరంగా ప్రవర్తిస్తారో!

ఈ ప్రశ్నలకు పైన భగవంతుడు సమాధానం చెప్పాలి. కొన ఊపిరితో ఉన్నదానికి రంగరించి చిగర్చటానికి ప్రయత్నించటమే నా ధర్మం!



## ఇవి చేయండి



**ఉపాధ్యాయుడు చెప్పిన కింది పదాలను (ఉక్తలేఖనం) రాయండి.**

ఋణం, కశ్మలం, రహస్యం, గ్రామస్థులు, దోసిళ్ళు, అర్థించు, ఘోరము, పక్షులు, లక్షణము, మార్జనం



## అవగాహన - ప్రతిస్పందన

1. చుట్టూ ఉన్న పరిసరాలలో మానవులకు మేలుచేసే చెట్లు /పక్షులు / జంతువులను గురించి వారి మాటల్లో చెప్పండి.
2. మీరు చూసిన / విన్నటువంటి బాధ / సంతోషం గురించి మీ మాటల్లో చెప్పండి.
3. మఱ్ఱిచెట్టు నిస్వార్థ బుద్ధితో పక్షులకు, మానవులకు ఎలాంటి సహాయాన్ని అందిస్తోందో మీ మాటల్లో చెప్పండి.



www.apteachers.in

## 4. కింది వచనం చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి.

స్వామి వివేకానంద అమెరికా, బ్రిటన్ వంటి సంపన్నదేశాలను దర్శించారు. భారతదేశానికి తిరిగి ప్రయాణమయినప్పుడు అక్కడి పత్రికా విలేఖరులు "మీ మాతృభూమి పట్ల మీ అభిప్రాయం ఏమిటి?" అని ప్రశ్నించారు. దానికి సమాధానంగా "భారతదేశాన్ని లోగడ ప్రేమించాను. కాని ఇప్పుడు భారతభూమిలోని ప్రతి ధూళికణం నాకు అత్యంత పవిత్రం. అది నాకొక తీర్థస్థానం" అని సగర్వంగా చెబుతారు. ఈవిధంగా కనిపెంచిన తల్లి మీద ఎలాంటి మాతృభావన ఉంటుందో మనకు జన్మభూమి అయిన భారతదేశం మీద కూడా అలాంటి మాతృభావన కలిగి ఉండాలనే ఉద్దేశాన్ని ప్రకటించారు.

**ప్రశ్నలు**

అ) వివేకానందుణ్ణి పరాయి దేశంలో పత్రికావిలేఖరులు ఏమని ప్రశ్నించారు?

ఆ) విలేఖరుల ప్రశ్నకు వివేకానందుడు ఏమని సమాధానం చెప్పారు?

ఇ) మాతృభావన ఎవరి యెడల కలిగి ఉండాలని ప్రకటించారు?

ఈ) వచనాన్ని చదివి 'శీర్షిక'ను నిర్ణయించండి.



## వ్యక్తీకరణ - సృజనాత్మకత

**అ) కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులు రాయండి.**



1. మఱ్ఱిచెట్టు చెప్పిన నవ్వు తెప్పించే సంఘటన ఏది?
2. పక్షి కథను గురించి మఱ్ఱిచెట్టు ఏమి చెప్పింది?
3. నరసింహులు బాల్యాన్ని గురించి మఱ్ఱిచెట్టు ఏమని నెమరువేసుకొంది?

**ఆ) కింది ప్రశ్నలకు 8 నుంచి 10 వాక్యాల్లో జవాబులు రాయండి.**

1. మఱ్ఱిచెట్టు హక్కులను గురించి మాట్లాడవలసి వచ్చిన సందర్భాన్ని వివరించండి.
2. మఱ్ఱిచెట్టు తనకు - గ్రామానికి ఉన్న సంబంధాన్ని చెప్పిన విధానాన్ని మీ మాటల్లో రాయండి.
3. మానవుల వలె చెట్లు / పక్షులు / జంతువులు మాట్లాడగలిగితే ఎలా ఉంటుందో మీ మాటల్లో వివరించండి.



## భాషాంశాలు

**అ) కింది వాక్యాలను చదివి గీత గీసిన పదాలకు అర్థాన్ని రాయండి.**

ఉదా: గాల్వన్ లోయలో కల్నల్ సంతోష్ బాబు ధైర్య సాహసాలకు చైనా సైన్యం <u>విస్తుపోయింది.</u>



www.apteachers.in

విస్తుపోవు - ఆశ్చర్యపడు

1. జంతువులు, పక్షులు వంటి ప్రాణుల యెడల నిర్దాక్షిణ్యంగా ప్రవర్తించరాదు.

   నిర్దాక్షిణ్యం - -------------------

2. జడివానతో వీచే పెనుగాలి చెట్లను పెళ్ళగిస్తుంది.

   పెళ్ళగించు - -------------------

3. దండకారణ్యంలో రాముని సత్తువ రాక్షసులను వణికించింది.

   సత్తువ - -------------------

4. 2025 నాటికి భారతదేశం ఇదమిద్ధంగా విశ్వగురుస్థానాన్ని చేరుతుంది.

   ఇదమిద్ధం - -------------------

**ఆ) కింది పదాలకు పర్యాయపదాలను పద విజ్ఞానం నుండి గ్రహించండి.**

1. నెపం : ____________, ____________
2. ఆశ్రయం : ____________, ____________
3. అపేక్ష : ____________, ____________

**ఇ) కింది ప్రకృతి - వికృతులను జతపరచండి.**

| | | | |
|---|---|---|---|
| 1. | హృదయము | (        ) | అ) సత్తువ |
| 2. | నిభ | (        ) | ఆ) ఎద |
| 3. | సత్త్వము | (        ) | ఇ) పత్తనము |
| 4. | పట్టణము | (        ) | ఈ) నెపము |

**ఈ) కింది పదాలకు సొంతవాక్య ప్రయోగం చేయండి.**

ఉదా॥ సీత, సావిత్రి కబుర్లు చెప్పుకొంటున్నారు.

మనసులోపెట్టుకొను – తరతరాలు – విశ్రాంతి – చీటికీ మాటికీ – చూడముచ్చట – చెవిలో పడటం జ్ఞాపకం – అపేక్ష – ఆశ్రయం – అల్లాడి పోవు – అస్తమానం – మరుపుకురానంత – గొంతునులమటం ఉయ్యాలలూగు – ఆగతాయి పనులు.

_______________________________________________

_______________________________________________

_______________________________________________

_______________________________________________

_______________________________________________



www.apteachers.in

**ఉ) కింది పదాలను ఏ అర్థంలో - సందర్భంలో ఉపయోగిస్తారో తెలుసుకోండి.**

ఉదా॥ కాలక్షేపం : 'సమయాన్ని వృథాగా గడుపుట' అనే అర్థంలో ఉపయోగిస్తారు.

1) హృదయ విదారకం : ..........................................................

2) గుండెలు అలసిపోయేటట్లు : ..........................................................

3) ముక్కు మీద వేలేసుకొను : ..........................................................

4) గుండె చెరువగు : ..........................................................

5) హృదయం ముక్కలవడం : ..........................................................

6) పొట్టన పెట్టుకును : ..........................................................



## వ్యాకరణాంశాలు

P9K2P7

**అ) కింది వాక్యాలు చదవండి.**

1. వాల్మీకి సంస్కృతంలో రామాయణాన్ని రచించాడు.
2. వ్యాసుడు సంస్కృతంలో భారతాన్ని రచించాడు.
3. విశ్వనాథ సత్యనారాయణ తెలుగులో శ్రీమద్రామాయణ కల్పవృక్షాన్ని రచించాడు.
4. ఎర్రన తెలుగులో హరివంశాన్ని రచించాడు.
5. పోతన తెలుగులో భాగవతాన్ని రచించాడు.

**ఆ) గీత గీసిన పదాలను విడదీయండి.**

**ఉదా :** రామాయణాన్ని = రామాయణము + ని

1. భారతాన్ని =
2. కల్పవృక్షాన్ని =
3. హరివంశాన్ని =
4. భాగవతాన్ని =

పై ఉదాహరణల్లోని వాక్యాల్లో క్రియకు ముందు ఎవరిని / దేనిని / వేనిని అని ప్రశ్నిస్తే (వాల్మీకి సంస్కృతంలో దేనిని రచించారు?) వచ్చే సమాధానాన్ని 'కర్మ' అని చెప్పవచ్చు. అలాంటి పదాలకు చివర ద్వితీయా విభక్తి ప్రత్యయమైన ని/ను (రామాయణాన్ని) చేరటాన్ని గమనించవచ్చు.

## సకర్మకం - అకర్మకం

**ఇ) కింది వాక్యాలు చదవండి.**

1. కౌసల్య రాముని చూసి సంతోషించింది.
2. సుమిత్ర లక్ష్మణుని ఆశీర్వదించింది.




www.apteachers.in

3. కైకేయి భరతుని రాజుగా చూడదలచింది.

4. శత్రుఘ్నుడు శత్రువులను జయించగలడు.

పై ఉదాహరణల్లో క్రియకు ముందు ఎవరిని / దేనిని / వేనిని (కౌసల్య ఎవరిని చూసి సంతోషించింది) అనే పదాన్ని ఉంచినపుడు సమాధానం వస్తోంది. కనుక ఈ వాక్యాలను 'సకర్మకాలు' అంటారు.

**ఈ) కింది వాక్యాలు చదవండి.**



1. దశరథుడు మరణించాడు.
2. జటాయువు నేలకూలాడు.
3. సూర్యుడు ఉదయిస్తున్నాడు.
4. సంపాతి ఎగురుతున్నాడు.

పై ఉదాహరణల్లో క్రియకు ముందు దేనిని / వేనిని / ఎవరిని అనే పదాన్ని ఉంచినప్పుడు ఎలాంటి సమాధానం రావడం లేదు. అంటే ఈ వాక్యాలలో కర్మ లేదని అర్థం. కనుక పై వాక్యాలను 'అకర్మకాలు' అంటారు.

## ఇత్వ సంధి



**ఉ) కింది వాక్యాలను గమనించండి**

1. కొండపల్లి విహార యాత్రకు వెళ్లి ఏమేమి బొమ్మలు కొన్నారు.
2. ఏమంటివి? మంచిని పంచమంటివా?
3. వసతి గృహ విద్యార్థులు సంక్రాంతికింటికి వెళ్లాలని అనుకుంటున్నారు.
4. మంచినెంచు వారు మానవులే?
5. మంచి కొంచెం చేసినా పదింతలు ఫలితాన్ని ఇస్తుంది.
6. సిరిగల వానికెయ్యెడల చేసిన మేలు నిష్ఫలం బగున్

**ఊ) గీత గీసిన పదాలను విడదీయండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఉదా : | ఏమేమి | = | ఏమి | + | ఏమి |
| 1. | ఏమంటివి | = | ____________ | + | ____________ |
| 2. | సంక్రాంతికింటికి | = | ____________ | + | ____________ |
| 3. | మంచినెంచు | = | ____________ | + | ____________ |
| 4. | పదింతలు | = | ____________ | + | ____________ |
| 5. | వానికెయ్యెడల | = | ____________ | + | ____________ |

పై ఉదాహరణలలో విడదీసిన పదాలలో పూర్వ స్వరంగా 'ఇ' కారం ఉంది. ఇలా పూర్వస్వరంగా 'ఇ' ఉండి దానికి ఏదైనా అచ్చు పరమైనపుడు జరిగే సంధి కార్యాన్ని "ఇకార సంధి" అంటారు.



www.apteachers.in

ఋ) కింది పదాలను విడదీయండి. పూర్వ స్వరాన్ని గమనించండి.

1. అమ్మగారింట్లో = ______________ + ______________

2. అత్తగారింట్లో = ______________ + ______________

3. చేతికందెదు = ______________ + ______________

4. చిన్నదైనా = ______________ + ______________

5. లేనిదంటు = ______________ + ______________

ౠ) కింది వాక్యాలను చదవండి. 'కర్మ' ను గుర్తించి గీత గీయండి.

1. నేను చెరువు గట్టునే పుట్టాను.
2. నేను దగ్గరలో ఉన్న ఆకులతో ఆమెను కప్పడానికి ప్రయత్నించాను.
3. పక్షి కేరుమని అరిచింది.
4. పిట్టలు కొట్టేవాడు పక్షి కడుపును పొడిచాడు.
5. మఱ్ఱి చెట్టు పాలు, కాయలు ఎన్నో జబ్బులను నయం చేస్తవి.
6. మరునాడే వడ్రంగులను వెంటబెట్టుకొని వచ్చాడు.

ఎ) పై వాక్యాల నుండి సకర్మక - అకర్మక వాక్యాలను విడదీసి రాయండి.

సకర్మక వాక్యాలు

1. ------------------------------------------------
2. ------------------------------------------------
3. ------------------------------------------------
4. ------------------------------------------------

అకర్మక వాక్యాలు

1. ------------------------------------------------
2. ------------------------------------------------
3. ------------------------------------------------
4. ------------------------------------------------

ఏ) పాఠం ఆధారంగా కొన్ని సకర్మక వాక్యాలు గుర్తించండి. రాయండి.

1. ------------------------------------------------
2. ------------------------------------------------



www.apteachers.in

ఐ) పాఠం ఆధారంగా కొన్ని అకర్మక వాక్యాలు గుర్తించండి. రాయండి.

1. ---------------------------------------------

2. ---------------------------------------------

3. ---------------------------------------------

4. ---------------------------------------------

## ప్రాజెక్టుపని

**చుట్టూ వున్న పరిసరాలలో మానవులకు మేలు చేసే(వేప/రావి/తులసి/తుమ్మ)ఏదైనా చెట్టు చిత్రాన్ని గీయండి. దాని గురించి రాయండి.**

## సుభాషితం



మేలైనను గీడైనను
శీలవతీ! మనుజుడెద్ది సేయు బరులకున్
వాలయంబుగ నది ఫల
కాలంబున గుడుచు వేరుగలుగదు చెపుమా!

**భావం:** ఓ సదాచార సంపన్నురాలా! మానవుడు ఇంకొకరికి మేలు చేసినా, కీడు చేసినా దానికి సంబంధించిన ఫలితాన్ని అనుభవించి తీరుతాడు. ఫలితం అనుభవించుటలో ఇంకో విధంగా జరగనే జరగదు.

## నేనివి చేయగలనా?

| | | |
|---|---|---|
| 1. | పాఠాన్ని అర్థం చేసుకొని సొంత మాటల్లో చెప్పగలను. | ఔను / కాదు |
| 2. | పాఠాన్ని ధారాళంగా చదవగలను. | ఔను / కాదు |
| 3. | రచయిత పాఠంలో చేసిన వాక్యప్రయోగాన్ని గ్రహించి అనుసరించగలను. | ఔను / కాదు |
| 4. | పరిసరాలలో ప్రాణులను గమనిస్తూ, వాటి బాధను గురించి రాయగలను. | ఔను / కాదు |

## ఉపాధ్యాయులకు సూచనలు

1. 'మాకూ ఉన్నాయి స్వగతాలు' రచనను సేకరించండి. చదవండి.
2. 'నీతి చంద్రిక' కథలను విద్యార్థులతో చదివించండి.



www.apteachers.in



చదవండి - ఆనందించండి

# ఆచరించి చూపాలి



ఒకసారి రామకృష్ణపరమహంస నివసించే ఆశ్రమానికి తన ఆరేళ్ళ కుమారుడిని తీసుకొని ఒక తల్లి వచ్చింది. 'స్వామీ! మా అబ్బాయి ఎంత చెప్పినా వినిపించుకోకుండా పదే పదే తీపి తింటున్నాడు. ఈ అలవాటును వాడితో ఎలాగైనా మానిపించండి' అని కోరింది.

రామకృష్ణ పరమహంస ఆ బాలుడి వైపు చూశారు. ఆమెతో "అమ్మా! ఒక వారం రోజుల తర్వాత మీ అబ్బాయిని తిరిగి నా వద్దకు తీసుకురండి." అని పంపేశారు.

వారం రోజులు గడిచాయి. రామకృష్ణ పరమహంస చెప్పినట్లుగానే ఆమె తన కొడుకుని తీసుకొని ఆశ్రమానికి వచ్చింది. అమ్మా! మరో వారం రోజుల తర్వాత మీ అబ్బాయిని తీసుకొని మళ్ళీ నా వద్దకు రండి". అని చెప్పి పంపారు.

మూడోసారి ఆ మహిళ తన బాలుడిని తీసుకెళ్ళింది. అప్పుడు పరమహంస బాబుతో "బాబూ! తీపితినొద్దు" అని చెప్పారు. దానికి బాలుడు అలాగేనంటూ తల ఊపి తీపి తినడం మానేశాడు. ఆ తల్లి ఎంతగానో సంతోషించి మరోసారి రామకృష్ణ పరమహంసను కలవడానికి ఆశ్రమానికి వెళ్ళింది. "స్వామీ! మా అబ్బాయి మీరు చెప్పగానే తీపి తినడం మానేశాడు. చాలా సంతోషం కానీ ఇలా చేయడానికి రెండు వారాల సమయం ఎందుకు తీసుకున్నారో నాకు అర్థం కాలేదు" అంది.

రామకృష్ణ పరమహంస ఆమెతో "అమ్మా! మీరు నా దగ్గరకు మొదటిసారిగా వచ్చినప్పుడు తీపి అతిగా తినే అలవాటు నాకు ఉంది.నేను తినడం మానేసినప్పుడు మీ అబ్బాయికి తీపి తినకూడదని చెప్పే అర్హత నాకు ఉంటుంది. ఆ అలవాటు మానుకోవడానికి నాకు రెండు వారాల సమయం పట్టింది. అందుకే అలా చెప్పాను. ఇతరులు తమ చెడు అలవాట్లు మానుకోవాలని చెప్పేముందు మనం సక్రమంగా ఉండాలి కదా! మనం ఆచరించకుండా ఇతరులకు చెప్పే అర్హత మనకు లేదు. 'చెప్పి చేయడం కన్నా చేసి చెప్పడం మేలు' అని వివరణ ఇచ్చారు.

వెన్నెలలో పడవ ప్రయాణం చేస్తూ వికసించిన మల్లెపూలను ఆఘ్రాణిస్తే కలిగే అనుభూతి తెలుగు భాష వింటున్నప్పుడు కలుగుతుంది. - సుబ్రహ్మణ్యభారతి






www.apteachers.in

# 5 పద్య పరిమళం

S8Q9V6

## వినడం - ఆలోచించి మాట్లాడడం




1. చిత్రాన్ని గమనించండి. చిత్రంలో ఎవరెవరున్నారు?
2. మీకు తెలిసిన ఇలాంటి నీతి పద్యాలు చెప్పండి.
3. మీకు తెలిసిన శతక కవుల పేర్లు చెప్పండి.

**ఉద్దేశం:** లోకంలో మంచి చెడులను, లోక ధర్మాలను, లోకరీతులను తెలియజేసి, విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించడం. వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం ఈ పాఠం ఉద్దేశం.

| క్ర.సం. | కవి | కాలం | రచన |
|---|---|---|---|
| 1 | పోతన | 15వ శతాబ్దం | భాగవతము |
| 2. | పక్కి అప్పల నరసయ్య | 16వ శతాబ్దం | కుమార శతకం |
| 3. | మారద వెంకయ్య | 16వ శతాబ్దం | భాస్కర శతకం |
| 4. | పోతులూరి వీరబ్రహ్మం | 17వ శతాబ్దం | కాళికాంబ సప్తశతి |
| 5. | గువ్వల చెన్నడు | 17వ శతాబ్దం | గువ్వల చెన్న శతకం |
| 6. | ఏనుగు లక్ష్మణ కవి | 18వ శతాబ్దం | సుభాషిత రత్నావళి |
| 7. | చుక్కా కోటి వీరభద్రమ్మ | 20వ శతాబ్దం | నగజా శతకం |
| 8. | గద్దల శాంయూల్ | 20వ శతాబ్దం | హితోక్తి శతకం |
| 9. | జెండామాన్ ఇస్మాయిల్ | 20వ శతాబ్దం | ఆంధ్రపుత్ర శతకం |



www.apteachers.in

## పద్య పరిమళం



1

✻ క ॥ క్షమ గలిగిన సిరి గలుగును
క్షమ గలిగిన వాణి గలుగు సౌఖ్యము లెల్లన్
క్షమ గలుగఁ దోన కలుగును
క్షమ కలిగిన మెచ్చు శౌరి సదయుఁడు తండ్రీ!

– ఆంధ్ర మహాభాగవతం

2

✻ క ॥ ధనమే మైత్రినిఁదెచ్చును
ధనమే వైరమును దెచ్చు ధనమే సభలన్
ఘనతను దెచ్చును నెంతటి
గొనముల కుప్పలకునైన గువ్వలచెన్నా !

– గువ్వల చెన్న శతకం





3

✻ క ॥ వృద్ధ జన సేవఁజేసిన
బుద్ధి విశేషజ్ఞుడనుచుఁబూత చరితుడున్
సద్ధర్మశాలియని బుధు
లిద్దరఁ బొగడెదరు ప్రేమయెసంగ కుమారా!

– కుమార శతకం

4

✻ ఆ.వె ॥ పరుల దిట్ట నోరు పాప పంకిల మౌను
పెద్దలను నుతింప శుద్ధియగును
నోటి మంచి తనము పాటించు సుజ్ఞాని
కాళికాంబ! హంస కాళికాంబ !

– కాళికాంబ సప్తశతి





www.apteachers.in



5

❊ కం॥ సత్యమె యశముకు మూలము
సత్యమె భవమోహపాశ సంస్కృతి బాపున్
సత్యమె శీలము నిలుపును
సత్యముతో నెట్టివ్రతము చాలదు నగజా


– నగజా శతకం

❊ కం॥ గురుభక్తియు విద్యలపై
తరగని విశ్వాస సంపద వినయము నిరం
తర సాధన, ధారణ పున
శ్చరణము విద్యార్థికి యవసర లక్షణముల్

– హితోక్తి శతకం

6





7

❊ ఆ.వె ॥ చూడనగ్నిఁ గాలి సుత్తి దెబ్బలకోర్చి
మేలి సొమ్ములగుచు మెరియుఁ బసిడి
బాధలోర్చుకున్న భవిత వర్ధిల్లురా
అఖిల లోకమిత్ర! ఆంధ్రపుత్ర!

– ఆంధ్రపుత్ర శతకం

❊ ఉ ॥ చేసిన దుష్టచేష్ట నదిచెప్పక, నేర్పునఁగప్పిపుచ్చి తా
మూసినయంతటన్, బయలుముట్టక యుండదదెట్లు, రాగిపై
బూసిన బంగరుం జెదరి పోవగడంగిన నాడు నాటికిన్
దాసిన రాగి గానబడదా జనులెల్ల రెఱుంగ భాస్కరా !

– భాస్కర శతకం

8





www.apteachers.in



9

✻ చ ॥ కరమున నిత్యదానము, ముఖంబున సూనృతవాణి, యౌఁదలం
గురుచరణాభివాదన, మకుంఠిత వీర్యము దోర్యుగంబునన్
వరహృదయంబునన్ విశదవర్తన, మంచితవిద్య వీనులన్
సురుచిరభూషణంబులివి శూరులకున్ సిరి లేనియప్పుడున్
– *సుభాషిత రత్నావళి*

## శతకం

నూరు పద్యాల రచనను 'శతకం' అంటారు. మకుట నియమం, సంఖ్యా నియమం, ఛందో నియమం, ముక్తకం శతక పద్యాల లక్షణాలు. వీటిలో ఏ పద్యానికి ఆ పద్యమే స్వతంత్ర భావం కలిగి ఉంటుంది. శతకపద్యాలు మానవ జీవిత మూలాలను తెలియజేస్తాయి.

## సారాంశం

**1వ పద్యభావం :** ఓ తండ్రీ! ఓర్పు కలిగి ఉంటే సంపద కలుగుతుంది. ఓర్పు ఉంటే విద్య అబ్బుతుంది. ఓర్పు ఉంటే సుఖములన్నీ కలుగుతాయి. సహనం కలిగి ఉంటే దయామయుడైన శ్రీహరి కూడా సంతోషిస్తాడు.

**2వ పద్యభావం :** ఓ గువ్వలచెన్నా! ధనము స్నేహాన్ని పెంచుతుంది. శత్రుత్వాన్ని కలుగజేస్తుంది. సభలలో గొప్పతనాన్ని తెచ్చిపెడుతుంది. ఇలా లోకంలో ఎన్నో గుణాలకు ధనమే కారణమవుతుంది.

**3వ పద్యభావం :** ఓ కుమారా! పెద్దలను సేవిస్తే బుద్ధి వికసిస్తుంది. ప్రవర్తన పవిత్ర మౌతుంది. సంస్కారం ధర్మబద్ధమవుతుంది. అలాంటి వారిని లోకంలో పండితులు కూడా కీర్తిస్తారు.

**4వ పద్యభావం :** ఓ కాళికాంబ! ఇతరులను నిందిస్తూ ఉండే నోటికి పాపం అనే బురద అంటుకుంటుంది. పెద్దలను గౌరవిస్తూ మాట్లాడితే పుణ్యం కలుగుతుంది. జ్ఞానవంతుడు ఎక్కడైనా, ఎప్పుడైనా మంచి మాటలనే మాట్లాడతాడు.



www.apteachers.in

**5వ పద్యభావం :** ఓ నగజా! సత్యం కీర్తికి మూలం. సత్యం కోరికలను, భవబంధాలను నశింపజేస్తుంది. సత్యం శీలాన్ని కాపాడుతుంది. సత్యాన్ని మించిన పూజ లేదు.

**6వ పద్యభావం :** గురువులపట్ల భక్తి, చదువులపట్ల అపార నమ్మకం. పెద్దలపట్ల వినయం, నిరంతరం కష్టపడేతత్వం, ఏదైనా అంశాన్ని గ్రహించి నిలుపుకోవడం (ధారణ), నేర్చుకున్న అంశాన్ని వల్లెవేసుకోవడం అనే సుగుణాలు విద్యార్థికి చాలా అవసరం.

**7వ పద్యభావం :** ఓ ఆంధ్ర పుత్రుడా! బంగారం అగ్నిలో కాలి, సుత్తి దెబ్బలకు ఓర్చుకొని విలువైన ఆభరణంగా తయారవుతుంది. అదే విధంగా బాధలను తట్టుకొని మనుగడ సాగిస్తే మంచి భవిష్యత్తు ఉంటుంది.

**8వ పద్యభావం :** ఓ భాస్కరా! ఎంత రహస్యంగా ఉంచినా, చేసిన చెడ్డపని బయటపడక మానదు. రాగి పైన బంగారంతో ఎంతచక్కగా పూతపూసినా, క్రమంగా బంగారం అరిగిపోయినకొలదీ రాగి బయటపడుతుంది కదా!

**9వ పద్యభావం :** చేతులతో నిత్యం దానం చేయడం, ఎప్పుడూ సత్యాన్నే మాట్లాడడం, గురువు పాదాలకు తలవంచి నమస్కరించడం, తిరుగులేని విజయాన్ని కలిగించే భుజబలం కలిగిఉండడం, నిర్మలమైన మనస్సు కలిగి ఉండడం, చెవులతో శాస్త్రాలు వినడం – అనే ఈ గుణాలు మహాత్ములకు ఐశ్వర్యం లేని సమయంలో కూడా మంచి అలంకారాలుగా ప్రకాశిస్తాయి.



## ఇవి చేయండి

**ఉపాధ్యాయుడు చెప్పిన కింది పదాలను (ఉక్తలేఖనం) రాయండి.**

క్షమ – సౌఖ్యము – మోక్షం – మైత్రి – ఘనత – పంకిలం –మేలిమి – కాళికాంబ – సూనృతవాణి – సఖ్యము – ధారణ – వైరం – నిత్యదానము – సత్యము – శీలము – వ్రతము – పసిడి – గురుభక్తి – భాస్కరా – పునశ్చరణము – వర్ధిల్లు – విశేషజ్ఞుడు – సుజ్ఞాని – ఆంధ్రపుత్ర – విద్యార్థి





www.apteachers.in

## అవగాహన - ప్రతిస్పందన

1. పాఠంలోని పద్యాలను రాగంతో, భావానికి తగినట్లుగా పాడండి.
2. మానవ జీవితంలో ధనం యొక్క అవసరాన్ని గురించి మీ మాటల్లో చెప్పండి.
3. వృద్ధులకు సేవ చేయవలసిన అవసరాన్ని గురించి మీ మాటల్లో చెప్పండి.
4. కింది పద్యం చదివి భావం రాయండి.

చందమామ ఇచ్చు చల్లని వెన్నెల
తేనెటీగ ఇచ్చు తీపి మధువు
మనిషివైన నీవు మరిఏమి తక్కువ
మంచిమాట లెపుడు మరువవద్దు !



**భావం :**

.......................................................................................

.......................................................................................

.......................................................................................

.......................................................................................

## వ్యక్తీకరణ - సృజనాత్మకత

**అ) కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులు రాయండి.**

1. క్షమ వలన ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయి?
2. వీరబ్రహ్మేంద్రస్వామి జ్ఞానవంతుని లక్షణాన్ని గురించి ఏమని చెప్పారు?
3. వృద్ధులను ఎందుకు సేవించాలి?
4. సత్యవాక్కు వలన కలిగే ప్రయోజనాలు ఏవి?

**ఆ) కింది ప్రశ్నలకు 8 నుంచి 10 వాక్యాలలో జవాబులు రాయండి.**

1. "బాధలోర్చుకున్న భవిత వర్ధిల్లురా"? అనే విషయాన్ని కవి ఎలా తెలియజేశారు?
2. "రాగిపై పూసిన బంగారం చెదిరిపోవును" అని కవి అనడంలో ఆంతర్యం ఏమిటి ?
3. మహాత్ములకు ఉండవలసిన సహజ లక్షణాలు ఏవి?
4. ఈ పాఠంలోని పద్యాల ఆధారంగా మీరు నేర్చుకున్న మంచి లక్షణాలను రాయండి?



www.apteachers.in



## భాషాంశాలు

**అ) కింది వాక్యాలను చదవండి. గీతగీసిన పదాలకు అర్థాలు రాయండి.**

ఉదా: మనిషికి ధనంపై మోహం ఉండరాదు.

మోహం = కోరిక

1. క్షమ వలన సిరి లభిస్తుంది.

   క్షమ = ..............................................................

2. స్నేహితులతో వైరం మంచిదికాదు

   వైరం = ..............................................................

3. తామరలు పంకిలం నుండి వికసిస్తాయి.

   పంకిలం = ..............................................................

4. భాస్కరుడు లోకానికి వెలుగునిస్తాడు

   భాస్కరుడు = ..............................................................

**ఆ) కింది వాక్యాలలో సమానార్థక పదాలను (పర్యాయ పదాలు) గుర్తించి రాయండి.**

1. కరముతో అన్నం తింటాము. హస్తములో జాతక రేఖలుంటాయి.

   చేయి = ..............................................................

2. ధనమే అన్నింటికీ మూలం. సంపద లేక పేదలు ఆకలితో పస్తులుంటున్నారు.

   సిరి = ..............................................................

3. ఆడపిల్ల చదువు అవనికే వెలుగు. భూకంపం వల్ల పుడమి కుంగుతుంది.

   భూమి = ..............................................................

4. కంసాలి పసిడితో ఆభరణాలు చేస్తాడు. ఆడవారికి పుత్తడిపై మమకారం ఎక్కువ.

   కనకం = ..............................................................

**ఇ) కింది పదాలకు వ్యతిరేక పదాలను రాయండి.**

ఉదా: పాపం × పుణ్యం

1. ధర్మం × ....................
2. సురులు × ....................
3. విద్య × ....................
4. చెడు × ....................



www.apteachers.in

**ఈ) కింది ప్రకృతి – వికృతి పదాలను జతపరచండి.**

| | | | | |
|---|---|---|---|---|
| 1. | విద్య | ( ) | అ) | అంచ |
| 2. | అగ్ని | ( ) | ఇ) | విద్దె |
| 3. | ధర్మము | ( ) | ఈ) | మొగము |
| 4. | హంస | ( ) | ఉ) | అగ్గి |
| 5. | ముఖము | ( ) | ఊ) | దమ్మము |

## పదకేళి

**ఉ) కింది పదపట్టిక ఆధారంగా శతకాలను, శతక కర్తలను గుర్తించండి. వాటి చుట్టూ గీతగీసి ఖాళీలలో రాయండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| కా | ళి | కాం | బ | | కు |
| శ | తె | హం | ద్దె | న | మా |
| హ | లు | స | భా | స్క | ర |
| స్త్రీ | గు | ధి | ర | శ | దా |
| శ్వ | పూ | క | రు | ణ | శ్రీ |
| ర | లు | ఏ | ను | గు | శ్రీ |



**ఉదా :** పక్కి అప్పల నరసయ్య రాసిన శతకం? = కుమార

| | | | |
|---|---|---|---|
| 1. | ధూర్జటి రాసిన శతకం? | = | ............................ |
| 2. | వీరబ్రహ్మం గారు రాసిన శతకంలోని మకుటం | = | ............................ |
| 3. | మారద వెంకయ్య రాసిన శతకం? | = | ............................ |
| 4. | తెలుగుబాల శతక కర్త? | = | ............................ |
| 5. | కంచర్ల గోపన్న రాసిన శతకం? | = | ............................ |
| 6. | సుమతీ శతకం రాసిందెవరు? | = | ............................ |
| 7. | నార్ల చిరంజీవి రాసిన శతకం? | = | ............................ |
| 8. | సిరిసిరి మువ్వ శతక కర్త? | = | ............................ |
| 9. | కాళికాంబ సప్తశతి శతక మకుటంలోని పక్షి? | = | ............................ |
| 10. | సుభాషిత రత్నావళి కర్త పేరులోని జంతువు? | = | ............................ |



www.apteachers.in

## వ్యాకరణాంశాలు

**అ) కింద విడదీసిన పదాలను కలిపి రాయండి.**

**ఉదా :** జనులు + ఎల్ల = జనులెల్ల

1. దెబ్బలకు + ఓర్చి = ____________

2. సొమ్ములు + అగుచు = ____________

3. సూర్యుడు + ఒక = ____________

4. బాధలు + ఓర్చుకున్న = ____________



పైన విడదీసిన పదాలలో మొదటి పదం చివర 'ఉ' ఉంది. రెండవ పదం (పర పదం) మొదట 'అ, ఇ, ఎ' వంటి అచ్చులున్నాయి. ఇలా 'ఉ' కారానికి అచ్చులు పరమైతే సంధి తప్పక జరిగి **'ఉకార సంధి'** రూపాలు ఏర్పడుతాయి.

**కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి.**

**ఉదా:** సౌఖ్యములెల్లన్ = సౌఖ్యములు + ఎల్లన్ ( ఉకార సంధి )

1. పంకిలమౌను = ................ + ................ (            )

2. కార్యములెల్ల = ................ + ................ (            )

**ఆ) కింది విడదీసిన పదాలను కలిపి రాయండి.**

**ఉదా:** శుద్ధి + అగును = శుద్ధియగును

1. లేని + అప్పుడున్ = ____________

2. మూసిన + అంతటన్ = ____________

3. ప్రేమ + ఒసంగ = ____________

4. ముట్టక + ఉండదదెట్లు = ____________

పైన విడదీసిన పదాలలో మొదటి పదం చివర 'అ, ఇ' వంటి అచ్చులున్నాయి. రెండవ పదం (పర పదం) మొదట అ, ఉ, ఒ వంటి అచ్చులు ఉన్నాయి. ఇక్కడ పూర్వ, పర పదాల మధ్య సంధి జరగనప్పుడు **'య్'** ఆగమంగా వచ్చి **'యడాగమ సంధి'** రూపాలు ఏర్పడుతాయి.

**ఇ) కింది పదాలను విడదీసి సంధి పేరు రాయండి.**

**ఉదా:** కాళికాంబ = కాళిక + అంబ సవర్ణదీర్ఘసంధి

1. గురూపదేశం = ________ + ________ ( ____________ )

2. చరణాభివాదనం = ________ + ________ ( ____________ )

3. విద్యార్థి = ________ + ________ ( ____________ )

4. ఋషీశ్వరుడు = ________ + ________ ( ____________ )



www.apteachers.in

పైన విడదీసిన సంస్కృత పదాలలో మొదటి పదం చివర 'అ'కారం ఉంది. రెండవ పదం మొదట కూడా 'అ'కారమే ఉంది. ఇలా అకారానికి సవర్ణమైన (అదే అచ్చు) అకారమే వచ్చి **'సవర్ణ దీర్ఘ సంధి'** రూపాలు ఏర్పడ్డాయి.

**ఈ) కింద గీతగీసిన పదాలలోని ప్రత్యయాలను గుర్తించి, ఏ విభక్తులో రాయండి.**

ఉదా: వృద్ధ జనులయొక్క సేవ = షష్ఠి విభక్తి

1. పరులను తిట్ట నోరు = ______________
2. సుత్తి దెబ్బలకు ఓర్చి = ______________
3. గురువు యందు భక్తి = ______________
4. ఓ ఆంధ్ర పుత్రుడా! మేలుకో = ______________
5. విద్య చేత వర్థిల్లుము = ______________
6. వృక్షము అవనిని రక్షించును = ______________
7. క్షమ వలన సిరి కలుగును = ______________
8. పరుల కొరకు జీవించుము = ______________

**ఆగమం**

**ఉ) కింది వాక్యాలను చదవండి. గీతగీసిన పదాలను విడదీసి రాయండి.**

1. మాయమ్మ వంట రుచికరంగా చేస్తుంది.
2. దుక్కిటెద్దు రంకె వేసింది.
3. పిల్లల మనసు చిగురుటాకు వంటిది.
4. సుమతి గుణవంతురాలు
5. గంగవ్వ బీదరాలు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| **ఉదా :** బీదరాలు | = | బీద | + | (ర్) | ఆలు |
| 1. మాయమ్మ | = | ............... | + | ................. | |
| 2. దుక్కిటెద్దు | = | ............... | + | ................. | |
| 3. చిగురుటాకు | = | ............... | + | ................. | |
| 4. గుణవంతురాలు | = | ............... | + | ................. | |

పై ఉదాహరణల్లో పూర్వ పర స్వరాలకు మధ్యలో య్ – ట్ – ర్ లు అదనంగా వచ్చి చేరుతున్నాయి. ఇలా చేరడాన్ని **'ఆగమం'** అంటారు.



www.apteachers.in

## ఆదేశం

**ఊ) కింది వాక్యాలను చదవండి. గీతగీసిన పదాలను విడదీయండి.**

1. తల్లిదండ్రులకు కష్టం కలిగించరాదు.
2. సుధ సంతలో కూరగాయలు కొన్నది.
3. రాజుకు గుఱ్ఱపుకళ్ళెం దొరికింది.
4. కరోనా సోకకుండా ఉండాలంటే కాలుసేతులు శుభ్రంగా కడుక్కోవాలి.

**ఉదా :** తల్లిదండ్రులు = తల్లి + తండ్రి

1. కూరగాయలు = .............. + ..............
2. గుఱ్ఱపుకళ్ళెం = .............. + ..............
3. కాలుసేతులు = .............. + ..............

పై ఉదాహరణలలో పూర్వ, పర పదాలు కలిసినప్పుడు ఒక అక్షరాన్ని తొలగించి వేరొక అక్షరం వచ్చి చేరింది. ఇలా ఒక అక్షరం స్థానంలో మరో అక్షరం రావడాన్ని **ఆదేశం** అంటారు.

## చతుర్థీ విభక్తి

**ఋ) కింది పట్టికను గమనించండి. పట్టిక ఆధారంగా జతపరచి రాయండి.**

| | | | |
|---|---|---|---|
| 1. | వంట | | పావురాలు నేలపై వాలాయి |
| 2. | గాలి | | పుత్రకామేష్టి యాగం చేశాడు. |
| 3. | తిండి గింజల | కొరకు | కట్టెలు కొట్టబడినవి |
| 4. | వామనుని | | పద్మాలు వేచి ఉన్నాయి |
| 5. | సూర్యోదయం | | బలి మూడడుగుల నేల దానం చేశాడు |
| 6. | దశరథుడు పుత్ర సంతానం | | కిటికీలు తెరిచారు |

**ఉదా :** తిండి గింజల కొరకు పావురాలు నేలపై వాలాయి.

1. వంట కొరకు = ____________________
2. గాలి కొరకు = ____________________
3. వామనుని కొరకు = ____________________
4. సూర్యోదయం కొరకు = ____________________
5. దశరథుడు పుత్రసంతానం కొరకు = ____________________

పై వాక్యాలలో **'కొరకు'** ప్రత్యయం పదాల మధ్య చేరింది. ఈవిధంగా **"కొరకున్, కై"** అనే ప్రత్యయాలు చేరితే దానిని **చతుర్థీ విభక్తి** అంటారు. పనిని ఉద్దేశించి చేసే క్రియలు కలిగిన వాక్యాలలో ఈ **'చతుర్థీ విభక్తి'** వస్తుంది. ఆధునిక కాలంలో **'కొరకు'** ప్రత్యయానికి బదులు **'కోసం'** అనే పదాన్ని వాడుతున్నారు.



www.apteachers.in



## ప్రాజెక్టుపని

1. శతక కవులకు సంబంధించిన విషయాలను సేకరించి కింది పట్టికను తయారుచేయండి.

| క్రమ సంఖ్య | కవి పేరు | కాలం | శతకం పేరు | ఇతర రచనలు |
|---|---|---|---|---|
| | | | | |



## చమత్కార పద్యం

చలన శక్తి గలదు జంతువు గాదది
చేతులెపుడు తిప్పు శిశువు గాదు
కాళ్ళు లేవు సర్వకాలంబు నడచును
దీని భావమేమి తిరుమలేశ !






## మీకు తెలుసా?

**శౌరి**

శ్రీకృష్ణుని తండ్రి వసుదేవుడు. వసుదేవుని తండ్రి శూరుడు. శ్రీకృష్ణుడు శూరుని మనుమడు కాబట్టి ఆయనకు **'శౌరి'** అని పేరు వచ్చింది.

**భవమోహపాశములు**

**'భవము'** అనగా పుట్టుక, ఉనికి అని, **'మోహము'** అనగా వలపు, భ్రాంతి అని, **'పాశము'** అనగా త్రాడు, బంధము అని అర్థాలు. ఈ మూడింటిని కలిపి భవమోహపాశములు అంటున్నారు. పుట్టుకతో వచ్చే కోరిక సంబంధ బాంధవ్యాలను **'భవమోహపాశములు'** అంటారు.



## నేనివి చేయగలనా?

1. పాఠంలోని పద్యాలను రాగయుక్తంగా, భావయుక్తంగా పాడగలను. — అవును / కాదు
2. పద్యభావాలను సొంత మాటలలో చెప్పగలను, రాయగలను. — అవును / కాదు
3. పాఠంలోని పదాలను సొంత వాక్యాలలో ఉపయోగించగలను. — అవును / కాదు
4. పాఠంలోని ప్రశ్నలకు జవాబులు సొంతమాటలలో రాయగలను. — అవును / కాదు



www.apteachers.in

## చదవండి - ఆనందించండి

# ఆశాపాత్ర



విశాల రాజ్యానికి రాజు ఇంద్రసేనుడు. ఒకరోజు మహారాజు అంతఃపురం పైనుంచి కిందికి చూశాడు. ఒక బిచ్చగాడు చెట్టు కింద కూర్చుని కనిపించాడు. అతని స్థితిని చూసి రాజు ఎంతో బాధపడ్డాడు. నేను ఎంతో చక్కగా పరిపాలిస్తున్నాను, రాజ్యంలో అందరూ సిరి సంపదలతో వర్ధిల్లాలి కదా! మరి నా ఎదురుగానే ఒక బిచ్చగాడు కనబడడమేమిటి? అనుకున్నాడు. గబగబా అంతఃపురం నుంచి బయటికి వచ్చాడు. మంత్రులందరూ అతనిని అనుసరించారు. రాజు బిచ్చగాడిని సమీపించాడు. రాజు ఎదురుగా నిలబడడంతో బిచ్చగాడు భయం భయంగా లేచి నిల్చున్నాడు. ఇంద్రసేనుడు అతనితో " ఏం కావాలో కోరుకో" అని అన్నాడు. అప్పుడు బిచ్చగాడు నేను కోరుకున్నది మీరు ఇవ్వలేరు మహారాజా అన్నాడు. రాజుకు పౌరుషం వచ్చింది. ఏం కావాలన్నా ఎంత కావాలన్నా ఇస్తాను అన్నాడు. జోలె నుంచి భిక్షాపాత్రను తీశాడు. బిచ్చగాడు ఖాళీ పాత్ర రాజుకి చూపించాడు. ఈ పాత్ర నిండుగా దానం చేయండి చాలు మహాప్రభు అన్నాడు.

"వెండి వరహాలు తెచ్చి నిండుగా పోయండి" అని రాజు తన పరివారాన్ని ఆజ్ఞాపించాడు. దోసిళ్ళతో వరహాలు తీసుకు వచ్చారు. రాజుగారి ఆజ్ఞ నెరవేర్చడానికి మంత్రులు పోటీపడ్డారు. ఒక దోసెడు చాలు పాత్ర నిండిపోతుంది అంటూ ఓ మంత్రి వైపు దానం చెయ్యమన్నట్టుగా రాజు చూశాడు. ఆ మంత్రి భిక్షాపాత్రలో వరహాలు పోశాడు. దోసెడు వరహాలకు పాత్ర నిండిపోవాలి. కానీ నిండలేదు. పోసిన వరహాలు పోసినట్టే మాయమైపోయాయి.

పాత్ర ఖాళీగానే ఉంది. పాత్రను నింపడానికి మంత్రులంతా దోసిళ్ళతో వరహాలు పోస్తున్నారు. ఎన్ని వరహాలు పోసినా పాత్ర నిండడం లేదు. అది చూసి అంతా ఆశ్చర్యపోయారు. అప్పటికే అక్కడికి సామంతులు, పుర ప్రముఖులు వచ్చి చేరారు. నేను కోరింది మీరు ఇవ్వలేరు. ఇవ్వలేనని ఒప్పుకోండి. ఎవరి దారిన వారు హాయిగా బతుకుదాం అన్నాడు బిచ్చగాడు. రాజు ఒప్పుకోలేదు. తాను ఓడిపోవడం ఏమిటి? అనుకున్నాడు. కోశాగారం మొత్తం తీసుకొచ్చి భిక్షాపాత్రలో వేయమన్నాడు.



www.apteachers.in



వజ్రాలు, వైఢూర్యాలు, రత్నాలు, మాణిక్యాలు, బంగారం, వెండి ఆభరణాలు అన్నీ తెచ్చి భిక్షాపాత్రలో పోశారు' ఎన్ని పోసినా ఎంత పోసినా పాత్ర ఖాళీగానే కనిపిస్తుంది. కోశాగారం ఖాళీ అయిపోయింది. సామంతుల కోశాగారాలు కూడా ఖాళీ అయిపోయాయి. చేతిలో చిల్లిగవ్వ లేకుండా అంతా కట్టుబట్టలతో నిల్చున్నారు. అయినా రాజు పట్టువీడలేదు. ఆ బిచ్చగాడు ముందు ఓడిపోవడాన్ని భరించలేక పోతున్నాడు. భిక్షాపాత్రను నింపేందుకు అందులో ఏనుగులనూ, రథాలనూ, గుర్రాలనూ, సైనికులను ఇలా అన్నింటిని ఉంచాడు. అయినా ఫలితం లేకపోయింది. పాత్ర ఖాళీగానే ఉంది. చివరి ప్రయత్నంగా సామంతరాజులనూ, మంత్రులనూ, అంతఃపురం లోని రాణులను కూడా ఉంచాడు.

అయినా పాత్ర నిండలేదు. ప్రజలంతా స్వచ్ఛందంగా అందులోకి ప్రవేశిస్తామన్నారు. రాజు వారించాడు. అప్పటికే సూర్యాస్తమయం అయింది. రాజు చేతులు జోడించి బిచ్చగాడి కాళ్ళ మీద పడ్డాడు. అయ్యా నేను ఓడిపోయాను. మీరే గెలిచారు. కానీ ఒక్క మాట దయచేసి చెప్పండి. ఈ భిక్షాపాత్ర మర్మమేమిటి? అని అడిగాడు. అప్పుడు ఆ బిచ్చగాడు పెద్దగా నవ్వుతూ మహారాజా ఈ పాత్ర మనిషి ఆశలకు మూలమైన మానవకపాలం (పుర్రె) తో తయారయింది. ఇది ఒక ఆశాపాత్ర. ఒకటి లభిస్తే ఇంకొకటి ఆశించే మనిషి నైజం (స్వభావం) తో తయారైన పాత్ర ఇది. మొత్తం ప్రపంచాన్నే మింగేస్తుంది. ఆశ ఉన్నంత వరకూ అందరూ బిచ్చగాళ్ళే అన్నాడు.

తేనెకన్న మధురంరా తెలుగు - ఆ తెలుగుదనం మా కంటి వెలుగు

- ఆరుద్ర





www.apteachers.in

# 6 మన విశిష్ట ఉత్సవాలు

## (ఉపవాచకము)

మన తెలుగు రాష్ట్రాలలో వివిధ ఉత్సవాలు, జాతరలు జరుగుతుంటాయి. అవి ఆయా ప్రాంత ప్రజల చరిత్ర, సంస్కృతి వారసత్వ సంపదకు సజీవ సాక్ష్యాలుగా నిలుస్తున్నాయి. విభిన్న అలవాట్లు, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ప్రజల మధ్య ఐకమత్యాన్ని నెలకొల్పుతున్నాయి. మనదేశ మూలభావం భిన్నత్వంలో ఏకత్వం. ఈ భావాన్ని పెంపొందిస్తూ మన రాష్ట్రంలో జరిగే కొన్ని ఉత్సవాల గురించి తెలుసుకుందాం....

H8H2H4

### 1. సిరిమానోత్సవం

సిరిమాను అంటే సంపదలిచ్చే పెద్ద చెట్టు. పైడితల్లి అమ్మవారు ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు. ఆ అమ్మవారి సిరిమానోత్సవం విజయనగరంలో జరుగుతుంది. ఈ ఉత్సవంలో మన రాష్ట్రంతోపాటు ఇతర రాష్ట్రాలనుండి కూడా లక్షలాది మంది భక్తులు పాల్గొంటారు.



పైడితల్లి అమ్మవారి జాతరలో భాగంగా జరిగే ఈ సిరిమానోత్సవంలో చారిత్రక అంశాలు మిళితమై ఉన్నాయి. ఒకసారి విజయనగరాన్ని పరిపాలించే విజయరామరాజు యుద్ధానికి సిద్ధమవుతాడు. యుద్ధానికి వెళ్ళవద్దని అతని చెల్లెలు పైడిమాంబ బ్రతిమాలింది. అయినప్పటికీ చెల్లెలు మాట పెడచెవిన పెడతాడు. యుద్ధానికి వెళ్తాడు. యుద్ధరంగంలో ఉన్న అన్నని చూడడానికి పైడిమాంబ బయలుదేరుతుంది. అక్కడికి చేరేలోపే తాండ్ర పాపారాయుడి చేతిలో తన అన్న హతమయ్యాడన్న వార్త తెలిసి స్పృహ కోల్పోతుంది. పరిచారికలు పరిచర్యలు చేశాక పైడిమాంబ కోలుకుంటుంది. తన అన్న లేకుండా తాను జీవించలేనంటుంది. అక్కడే ఉన్న పెద్ద చెరువులో ఆత్మార్పణ చేసుకుంటుంది. కొంతకాలానికి స్నేహితురాళ్ళకు కలలో కనిపిస్తుంది. పెద్ద చెరువులో తాను విగ్రహమై వెలుస్తానంటుంది. తనను వెలికితీసి గుడి కట్టాలని చెప్పింది. దానితో బెస్తవారు వలలతో గాలించి అమ్మవారి విగ్రహాన్ని బయటికి తీశారు. చెరువుగట్టుపై పైడిమాంబ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు.

విజయదశమి తరువాత వచ్చే మొదటి మంగళవారం నాడు విగ్రహ ప్రతిష్ఠ చేస్తారు. అప్పటి నుండి దసరా తర్వాత వచ్చే మొదటి మంగళవారంనాడు పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం జరుగుతోంది. సిరిమానోత్సవం జరగడానికి 15 రోజుల ముందుగానే పైడితల్లి అమ్మవారి సిరిమానును ఎక్కడినుండి తేవాలనే




www.apteachers.in

విషయాన్ని పూజారి ఆలయ ధర్మకర్తలకు తెలియజేస్తాడు. పూజారి సూచన మేరకు వారు సిరిమాను ఉన్న చోటికి వెళ్తారు. స్థల యజమాని అనుమతితో సిరిమానును తీసుకువస్తారు.

సుమారు 60 అడుగుల పొడవు ఉండే సిరిమాను చివర ఆసనం ఏర్పాటు చేస్తారు. దానిపై పూజారిని కూర్చోబెడతారు. గుడిపూజారిని పైడిమాంబ అమ్మవారి ప్రతిరూపంగా భావిస్తారు. ఆయనను ఆ ఆసనంలో కూర్చోబెడతారు. ఆలయం నుండి విజయనగర రాజుల రాజప్రాసాదం వరకు మూడుసార్లు ఊరేగిస్తారు. ఆ సిరిమానుకు ముందుభాగంలో బెస్తవారి వల, అంజలిరథం (దేవతల రథం) నడుస్తాయి. సిరిమానోత్సవం అంగరంగవైభవంగా జరుగుతుంది. అమ్మవారు వెలిసిన తర్వాత ఈ ప్రాంత ప్రజలు ఎలాంటి ప్రకృతి వైపరీత్యాలకు గురికాలేదు. అదంతా అమ్మవారి దయ అని ఈ ప్రాంత ప్రజలు భావిస్తారు. జాతరలో భాగంగా అమ్మవారి ఘటాలు రాజ మహల్‌కి తీసుకువెళ్తారు. తిరిగి చదురు గుడికి చేరుకుంటారు. రాబోయే సంవత్సర కాలంలో జరిగే మంచి చెడులను పైడితల్లి అమ్మవారు పూజారి రూపంలో చెబుతుందని భక్తుల విశ్వాసం. ఆ సమయంలో పూజారి ధాన్యపు గింజలను ఇస్తాడు. వాటిని తమ పొలాల్లో మొదటి విత్తుగా నాటుకుంటే మంచి పంట పండుతుందని రైతుల నమ్మకం.

## 2. గుణదల మేరీమాత ఉత్సవం

దక్షిణ భారతదేశంలో ఉన్న పెద్ద చర్చిలలో గుణదల మేరీమాత చర్చి ఒకటి. ఇక్కడ ఫ్రాన్స్ దేశంలోని లూర్ధు నగరం చర్చిలో ఉన్న మేరీమాత విగ్రహాన్ని పోలిన విగ్రహం ఉంది. ఇది గుహలో ఉంటుంది. విజయవాడ సమీపంలోని గుణదల చర్చిలో కూడా మేరీమాత విగ్రహం కొండ గుహలోనే ఉంటుంది. అందువల్ల ఈ చర్చి ప్రసిద్ధి చెందింది.



ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 9,10,11 తేదీలలో గుణదల మేరీమాత ఉత్సవాలు జరుగుతాయి. ఈ ఉత్సవాల వెనుక ఒక కథ ఉంది. లూర్ధునగర శివారులో ఉన్న కొండ దిగువకు వంట చెరకు ఏరుకోడానికి బెర్నాడెట్ అనే బాలిక వెళ్లింది. ఆమెకు మేరీమాత ఒక స్త్రీ రూపంలో దర్శనమిచ్చి, మాట్లాడింది. ఆ బాలిక ఇదే విషయం తల్లితోనూ ఇతరులతోను చెప్పింది. ఇది విని అందరూ ఆశ్చర్యపోయారు. మేరీమాత కనిపించిన ఫిబ్రవరి 11వ తేదీని గుర్తుచేసుకుంటూ, ప్రతి సంవత్సరం అక్కడ మేరీమాత ఉత్సవాలు జరుగుతాయి. గుణదలలో కూడా 1924 నుండి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 11న మేరీమాత ఉత్సవాలు జరుగుతున్నాయి.

1924 వ సంవత్సరంలో బ్రిటిష్ ప్రభుత్వం గుణదలలో "సెయింట్ జోసెఫ్స్ ఇన్‌స్టిట్యూట్" అనే అనాథ శరణాలయం ఏర్పాటు చేసింది. ఇటలీకి చెందిన ఫాదర్ పి. ఆర్లాటి దానికి రెక్టార్‌గా నియమితుడయ్యాడు. ఆయన అదే సంవత్సరం గుణదల కొండపై ఉన్న గుహలో మేరీమాత విగ్రహాన్ని నెలకొల్పాడు. అప్పటి నుండి మేరీమాత పూజలందుకుంటోంది.



www.apteachers.in

1946 లో అప్పటి చర్చి ఫాదర్ బియాంకి, ఇతరులు కలిసి నూతన మేరీమాత విగ్రహాన్ని, బలిపీఠాన్ని నిర్మించదలిచారు. అత్యవసరంగా ఫాదర్ బియాంకి ఇటలీ వెళ్ళాడు. మిగిలినవారు చర్చి నిర్మాణాన్ని కొనసాగించారు. అకస్మాత్తుగా వచ్చిన వరదలలో అప్పటి వరకు సిద్ధమైన నిర్మాణాలన్నీ కొట్టుకుపోయాయి. తిరిగి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఫాదర్ బియాంకి ఇటలీ నుండి తిరిగి వచ్చేనాటికి (1947)చర్చి నిర్మాణం పూర్తయ్యింది. అప్పటి నుండి ప్రతి శుక్ర, శని, ఆది వారాల్లోనూ, క్రిస్మస్, జనవరి1, గుడ్ ఫ్రైడే వంటి క్రైస్తవ పర్వదినాల్లోనూ ప్రజలు మేరీమాతను దర్శించుకుని దీవెనలు పొందుతున్నారు.

భక్తుల తాకిడి పెరగడంతో గుణదల మేరీమాత ఉత్సవాలు ఒకే రోజు కాకుండా మూడు రోజులపాటు జరుపుకుంటారు. ఈ ఉత్సవాలకు లక్షలాదిగా భక్తులు హాజరవుతారు. కొండవద్ద సహజసిద్ధంగా ఏర్పడ్డ గుహనుండి కొండపై నిర్మించిన శిలువకు ఇప్పుడు మెట్ల మార్గాన్ని అభివృద్ధి చేశారు. ఈ కాలిబాటలో క్రైస్తవులు పవిత్రంగా భావించే వయాడోలరోసా అనే 14 స్థలాల విశిష్టతను తెలిపే క్రీస్తు జీవిత ఘట్టాలను ఏర్పాటు చేశారు. నవంబర్ నుండి డిసెంబర్ వరకు జరిగే ప్రత్యేక ప్రార్థనలకు రాష్ట్రం నలుమూలల నుండి క్రైస్తవ భక్తులు వేలాదిగా వస్తారు.

## 3. కోటప్పకొండ ప్రభల తిరునాళ్ళు

ఆంధ్రప్రదేశ్‌లో ప్రసిద్ధిచెందిన శైవక్షేత్రాలలో కోటప్పకొండ ఒకటి. ఇది గుంటూరు జిల్లాలోని నరసరావుపేట సమీపంలో ఉంది. ఇది ఎల్లమంద కొండకావూరుకు మధ్య గల పర్వత ప్రాంతం. 1500 ఎకరాల వైశాల్యం ఎనిమిది మైళ్ళ చుట్టుకొలతతో ఈ ప్రాంతం విస్తరించి ఉంటుంది. ఈ కొండ చుట్టూ రాళ్ల మధ్యలో చిన్నచిన్న గుంటలు (దొనలు) ఉంటాయి. వీటితో పాటు కొండ మధ్యలో 'పాపనాశనం' అనే తీర్థం ఉంది. ఇది స్వయంగా శివుడు తన త్రిశూలంతో కొట్టగా ఏర్పడిందంటారు. వీటిలో స్నానం చేస్తే పాపాలు నశిస్తాయని భక్తుల నమ్మకం.



ఈ కొండను ఏ వైపు నుంచి చూసినా మూడు కూటములు (శిఖర ములు) కనిపిస్తాయి. వీటి మీద మూడు శివలింగాలు ఉన్నాయి. అందుకే కోటప్పకొండ త్రికూటాచలంగానూ, మధ్య శిఖరం మీద ఉన్న శివుడు త్రికూటేశ్వరుడిగా పూజలందుకుంటున్నాడు. కొండ కింది భాగంలో గొల్లభామ గుడి ఉంది. ఈమె పరమ భక్తురాలైన ఆనందవల్లి. ఈమెను ముందుగా దర్శించిన తరువాత కోటయ్యను దర్శిస్తారు. స్థలపురాణం ప్రకారం దక్షయజ్ఞం తరువాత పరమశివుడు ఇక్కడ పన్నెండు సంవత్సరాల బాలునిగా అవతరించాడు. శ్రీ మేధా దక్షిణామూర్తి రూపంలో దేవతలతో నివసించాడని చెబుతారు.


www.apteachers.in

కోటప్పకొండ అనగానే మహాశివరాత్రినాడు జరిగే ప్రభల ప్రదర్శన గుర్తుకు వస్తుంది. ప్రభలు అనగా వెదురు కర్రలతో దీర్ఘచతురస్రాకారంగా పొడవైన ఆకారాలు నిర్మిస్తారు. దానికి పై భాగంలో త్రికోణపు ఆకారాన్ని ఏర్పాటు చేస్తారు. రంగు రంగుల గుడ్డలతోను కాగితాలతోను కప్పుతారు. రకరకాల బొమ్మలను అతికిస్తారు. ప్రభల అంచులను చిరుగంటలతో విద్యుద్దీపాలతో అలంకరిస్తారు. ఇవి పది నుండి వంద అడుగుల ఎత్తు వరకు ఉంటాయి. చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే ప్రభలలో ఒకదానిని మించిన ప్రభ మరొకటి ఎంతో ఎత్తయినది. వీటిని ఎడ్లబండ్లపైన, ట్రాక్టర్ల పైన ఉంచి మేళతాళాల మధ్య కొండకు ఊరేగింపుగా తీసుకువస్తారు.

మొక్కుబడులు ఉన్నవారు చిన్న ప్రభలను తమ భుజాలపై ఉంచుకొని కొండ చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. ప్రజలు ఆయా గ్రామాల నుండి ఊరేగింపుగా వచ్చేటప్పుడు స్త్రీలు కడవలతో వారు పోస్తారు. ప్రభల ముందు భాగంలో జంగమ దేవరలు కత్తులు చేతపట్టి "శివ శివ మూర్తివి గణనాథా - నీవు శివుని కుమారుడవు గణనాథా" అంటూ భక్తితో దండకాలు చదువుతారు. "చేదుకో కోటయ్య చేదుకో.... చేదుకో మల్లయ్య చేదుకో..." అని స్వామిని భక్తి భావంతో పిలుస్తూ కొండను ఎక్కడం నేటికీ ఇక్కడ చూడవచ్చే విశేషం.

వ్యవసాయంలో ముఖ్య భూమిక పోషించే ఎద్దులను ఈ ప్రాంత రైతులు కన్న బిడ్డలవలె సాకుతారు. కోడెదూడలు, ఎద్దులు, రైతుల ఇళ్ళలోని బిడ్డలు ఏవిధమైన అనారోగ్యం పాలవ్వకుండా క్షేమంగా ఉండాలని మొక్కుకుంటారు. మహా శివరాత్రి పర్వదిన సందర్భంగా అత్యంత జనసందోహంతో జరిగే జాతరగా కోటప్పకొండ ప్రభల తిరునాళ్ళు ప్రసిద్ధి చెందాయి. కోటప్పకొండ ప్రభల ఉత్సవాన్ని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించింది.

## 4. రొట్టెలపండుగ

హిందూ ముస్లింలు ఐకమత్యంతో జరుపుకునే పండుగలలో రొట్టెలపండుగ ఒకటి. ఇది నెల్లూరులో ఉన్న స్వర్ణాలచెరువు వద్ద జరుగుతుంది. దీనిని ప్రతి సంవత్సరం మొహర్రం నెలలో నెలవంక కనిపించిన పదకొండవరోజు నుండి మూడురోజుల పాటు నిర్వహిస్తారు. ఈ రొట్టెలపండుగలో మనరాష్ట్రం నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి కూడా కులమతాలకు అతీతంగా లక్షలాదిగా ప్రజలు పాల్గొంటారు.

ఈ పండుగలో మహిళలు అత్యధికంగా పాల్గొంటారు. నెల్లూరు జిల్లా గండవరం వద్ద జరిగిన పవిత్ర యుద్ధంలో 12 మంది ఇస్లాం వీరులు మరణించారు. వీరి మొండాలను వారి గుర్రాలు దర్గామిట్ట చెరువు వద్దకు చేర్చాయి. మొండాలు అక్కడే ఖననం అయ్యాయి. కాలక్రమంలో ఈ పన్నెండు మొండాలకు స్థానికులు సమాధులు నిర్మించారు. ఆ స్థలానికి బారా షహీద్ (బారహ్ అనగా పన్నెండు.. షహీద్ అనగా వీరుడు) అని పేరు పెట్టారు. మరణించిన 12 మంది తలలలో ఏడుగురి తలలు మాత్రమే యుద్ధం జరిగినచోట లభ్యమయ్యాయి. ఈ ఏడు తలలు లభ్యమైన ప్రదేశాన్ని సాతోషహీద్ అంటారు.

నెల్లూరు ప్రాంతాన్ని పరిపాలించిన ఆర్కాటు నవాబు భార్య తీవ్రమైన అనారోగ్యంతో బాధపడేది. ఆ రోగనివారణకు నవాబు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం కనిపించలేదు. దర్గామిట్ట చెరువు వద్ద రజక దంపతులకు ఈ పన్నెండుమంది యుద్ధవీరులు కలలో కనిపించారు. సమాధులపై ఉన్న మట్టిని నవాబు భార్యకు లేపనంగా పూస్తే ఆమె ఆరోగ్యం కుదుట పడుతుందని తెలిపారు. ఆ దంపతులు ఈ విషయాన్ని నవాబు ఆస్థానంలోని రాజగురువుకి చేరవేసారు. రాజగురువు ద్వారా విషయం తెలుసుకున్న నవాబు బారాషహీద్ నుండి మట్టి తీసుకువచ్చి తన భార్యకు లేపనం చేస్తాడు. దానితో నవాబు భార్య ఆరోగ్యాన్ని తిరిగి పొందుతుంది.


www.apteachers.in

దీనికి కృతజ్ఞతగా ఆర్కాటు నవాబు భార్యా సమేతంగా బారాషహీద్‌ను సందర్శిం చాడు. ప్రార్థనలు నిర్వహించి రొట్టెలు నైవేద్యంగా సమర్పించాడు. అక్కడ ఉన్న ప్రజలకు ఆ రొట్టెలు పంచాడు. బారాషహీద్ దర్గాను అభివృద్ధి చేసాడు.



అప్పటి నుండి ప్రజలు తమకు ఎలాంటి కోరికలు ఉన్నా బారహ్ షహీద్ దర్గాను సందర్శించడం ప్రారంభించారు. వారి కోరిక తీరితే తర్వాత సంవత్సరం దర్గాను సందర్శించి రొట్టెలు పంచుతామని మొక్కుకుంటారు.

అలా కోరిక తీరినవారు మరుసటి సంవత్సరం జాతరకు వస్తారు. రొట్టెల పండుగ నాడు వారు తెచ్చిన రొట్టెలను ఇతరులతో పంచుకుంటారు. రొట్టెల పండుగ మొదటిరోజు షహదత్‌తో ప్రారంభమవుతుంది. రెండవరోజు గంధోత్సవం జరుగుతుంది. గంధోత్సవంలో భాగంగా కోటమిట్టలోని అమీనియా మసీదు నుండి గంధాన్ని తీసుకువస్తారు. ఈ 12 సమాధులకు గంధం పూస్తారు. మిగిలిన గంధాన్ని భక్తులకు ప్రసాదంగా ఇస్తారు. మూడవరోజు రొట్టెలపండుగ. ఆ రోజు భక్తులు స్వర్ణాల చెరువులో దిగి రొట్టెలు ఒకరికొకరు ఇచ్చిపుచ్చు కుంటారు.

## 5. అహోబిలం పార్వేట ఉత్సవం

"హరినామమే కడు ఆనందకరము" అని నిత్యం తనని పూజించే భక్తుడు ప్రహ్లాదుణ్ణి రక్షించడానికి శ్రీమహావిష్ణువు నరసింహునిగా అహోబిలంలో అవతరించాడు. అహోబిలం కర్నూలు జిల్లాలో ఉంది. స్వామి వారి రూపాన్ని చూసిన దేవదానవులు అహో బలం ....అహో బలం అని ఆశ్చర్యపోయారు. ఇదే కాలక్రమేణా 'అహోబిలం' అనే పేరుతో స్థిరపడింది. ఇక్కడ కొలువైన నరసింహస్వామివారి దేవేరి చెంచులక్ష్మి.

ప్రతి సంవత్సరం ఫాల్గుణ శుద్ధ పౌర్ణమినాడు నరసింహుని కళ్యాణోత్సవం వైభవంగా జరుగుతుంది. ప్రతి దేవాలయంలోను కళ్యాణోత్సవం జరగడం ఆనవాయితీగా వస్తుంది. కాని అహోబిలంలో జరిగే కళ్యాణోత్సవానికి ఒక ప్రత్యేకత ఉంది. సంక్రాంతి వరకు దేవాలయంలో ఉన్న స్వామివారు కనుమనాడు ఉత్సవ మూర్తిగా దేవాలయం వెలుపలకి వస్తారు. ఈ క్రమంలో అహోబిలం చుట్టుప్రక్కల ఉన్న 35 గ్రామాలలో 41 రోజులపాటు ప్రతీ ఇంటిని సందర్శిస్తాడు. ఫాల్గుణ శుద్ధ పౌర్ణమినాడు జరిగే తన కళ్యాణోత్సవానికి రమ్మని ప్రజలను ఆహ్వానిస్తాడు.





www.apteachers.in

ఈ సందర్శనలో కులమతాల ప్రసక్తిగానీ, ధనిక బీద తారతమ్యాలు కాని ఉండవు. ఆయా గ్రామాల పొలిమేరలకు స్వామివారి పల్లకి వస్తుంది. అక్కడి గ్రామాధికారులు, ప్రజాప్రతినిధులు ఎదురేగి స్వామి వారికి స్వాగతం పలుకుతారు. గ్రామంలోకి తోడ్కొనివెళ్తారు. 35 గ్రామాల ప్రజలూ తమ గ్రామానికి స్వామి వారి పల్లకి రాగానే సంబరాలు చేసుకుంటారు. స్వామివారి పల్లకి గ్రామంలో ఉన్నంతసేపు గ్రామం అంతా పండుగ వాతావరణం నెలకొంటుంది. ఈ విధంగా స్వామి వారు గ్రామాలు సందర్శించడాన్నే పార్వేట ఉత్సవం అంటారు. ఆయా గ్రామాలలోని తన ఆస్తులను స్వామి వారు చూసుకుంటారని అక్కడి వారి నమ్మకం.

పారువేట ఒక దేవ ఉత్సవం. 'పరి' అనగా గుర్రం, 'వేట' అనగా దుష్టశిక్షణ, శిష్టరక్షణ గురించి జరిగేది. దీనికై స్వామివారు అహోబిలం చుట్టుప్రక్కల సంచరిస్తారని నమ్మకం. సుమారు 600 సంవత్సరాల నుండి పార్వేట ఉత్సవాలు జరుగుతున్నాయి. స్వయంగా బ్రహ్మదేవుడు స్వామివారి కళ్యాణోత్సవం జరిపిస్తాడు. సకల దేవతలు స్వామి వారి కళ్యాణానికి హాజరవుతారని ప్రతీతి. దేవతలతో పాటు ప్రజలు కూడా హాజరై కళ్యాణోత్సవాన్ని తిలకిస్తారు. ఈ క్షేత్రంలో కొండపై ఉగ్ర నరసింహునిగా కొండ దిగువన శాంతమూర్తిగా, మొత్తం క్షేత్రం అంతా 9 రూపాలతో నవ నారసింహులుగా కొలువై ఉన్నారు. శ్రీమహావిష్ణువు నరసింహుని అవతారంగా ఉద్భవించిన స్తంభం కూడా ఇక్కడ ఉంది. 108 వైష్ణవ క్షేత్రాలలో అహోబిలం ప్రసిద్ధమైన 97వ క్షేత్రం. స్వామివారి కళ్యాణోత్సవానికి ఆంధ్రప్రదేశ్‌తోపాటు కర్ణాటక, తమిళనాడు నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు.

## 6. లేపాక్షి ఉత్సవాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనంతపురం జిల్లాలోని లేపాక్షి ఒక చారిత్రక ప్రదేశంగా పేరొందింది. "లేపాక్షి ఉత్సవాలు" రాష్ట్ర పర్యాటకరంగ అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతున్నాయి. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి,మార్చి నెలలో అనుకూలమైన ఏవైనా రెండు రోజుల్లో ప్రభుత్వం ఈ ఉత్సవాలు నిర్వహిస్తుంది. లేపాక్షి ఉత్సవాల సందర్భంగా ఈ రెండు రోజులూ అనేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు. ప్రతి ప్రదర్శన కన్నులకు కట్టేదిగా ఉంటుంది. లేపాక్షి ఆలయాలకు సంబంధించిన యక్ష, హరికథా గానాలు ప్రదర్శిస్తారు. లేపాక్షి చరిత్రా సంస్కృతులను తెలియజెప్పే నృత్య, గాన, సంగీత ప్రదర్శనలు ప్రేక్షకులను ఆనందింపజేస్తాయి. లేపాక్షి ఆలయాలను, చారిత్రక కట్టడాలను ఉత్సవాల సందర్భంగా ప్రత్యేకంగా అలంకరిస్తారు.

విజయనగర రాజులు తమ పరిపాలనా కాలంలో ఇక్కడ ఎన్నో ఆలయాలు, కట్టడాలు నిర్మించారు. లేపాక్షి పట్టణంలోకి ప్రవేశించేటప్పుడు దేశంలోనే అతిపెద్ద ఏకశిలా నంది విగ్రహం చూడవచ్చు. ఇది ఠీవిగా పర్యాటకులకు ఆహ్వానం పలుకుతున్నట్లు ఉంటుంది. దీనినే లేపాక్షి బసవయ్య అంటారు. ఇది 8.1 మీటర్ల పొడవు, 4.5 మీటర్ల ఎత్తు కలిగిఉంటుంది. ఈ బసవయ్య మెడలో పూసలహారాలు, గంటలు ఉంటాయి. బసవయ్య విగ్రహం



లేపాక్షి బసవయ్య



www.apteachers.in

రిక్కించిన చెవులతో, లేచి ఉరకబోడానికి కాళ్ళను సరిచేసుకుంటున్న భంగిమతో ఉంటుంది. మెడలో గల హారంలో వేలాడే రెండు గరుడ పక్షులు, వాటి ముక్కున వ్రేలాడే ఏనుగులు ఉంటాయి. ఇది ఆనాటి శిల్పుల అద్భుత శిల్పకళాసౌందర్యానికి ప్రతీక అని చెప్పవచ్చు. ప్రముఖకవి అడవి బాపిరాజు లేపాక్షి బసవన్నను ఉద్దేశించి రాసిన గేయం...




'లేపాక్షి బసవయ్య – లేచి రావయ్య
కైలాస శిఖరిలా – కదిలి రావయ్య....'

చాలా ప్రసిద్ధి చెందింది. ఈ విగ్రహానికి సమీపం లోనే మధ్యయుగం నాటి నిర్మాణకళతో కూడిన వీరభద్రస్వామి ఆలయం ఉంది. దీనినే 'లేపాక్షి' ఆలయం అంటారు. ఈ ఆలయం ఆధ్యాత్మికంగా ఎంతో ప్రత్యేకత సంతరించుకుంది. శివకేశవులకు భేదం లేదని చెబుతూ శివకేశవులను ఎదురెదురుగా ప్రతిష్ఠించారు. ఇక్కడ వెలసిన మూలవిరాట్టు వీరభద్రుడు. ఇదే ఆలయంలో స్తంభం పై దుర్గాదేవి విగ్రహం ఉంటుంది. గణపతి, నాగేంద్రుని పెద్ద రాతి విగ్రహాలు పర్యాటకులను ఆకర్షిస్తుంటాయి. లేపాక్షి ఆలయంలో రాతి పలకలు, స్తంభాలు, రాతి దూలాలు ఒకటేమిటి ప్రతి అణువూ అత్యద్భుతంగా నాటి శిల్పులు తీర్చిదిద్దారు. గోడలు, పై కప్పులపై చిత్రించిన వర్ణ చిత్రాలు అప్పటి చిత్రకారుల కళానైపుణ్యానికి దర్పణం పడతాయి.

ఆలయంలో చిత్రించిన రామాయణం, మహాభారతం, శివపురాణం, శివపార్వతుల కళ్యాణం, దశావతారాలు మొదలైన చిత్రాలు చూసి తీరవలసిందే. ఇక్కడ ప్రతి నిర్మాణం రాతితో నిర్మించినదే. వ్రేలాడే రాతి స్తంభం ఇక్కడ మరొక ప్రత్యేకత. లేపాక్షి చూడదగిన చారిత్రక ప్రదేశం అనడంలో ఎలాంటి సందేహం లేదు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిఏటా లేపాక్షి ఉత్సవాలు నిర్వహిస్తోంది.



## ప్రశ్నలు–జవాబులు

K7M9N3

**అ) కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులు రాయండి?**

1. గుణదల మేరిమాత ఉత్సవానికి మాతృక ఏమిటో తెలపండి?
2. కోటప్పకొండ తిరునాళ్ళలో గల మానవీయకోణం ఏమిటి?
3. అహోబిలం పార్వేట ఉత్సవం ప్రత్యేకత ఏమిటి?
4. లేపాక్షి ఉత్సవాల గురించి మీ సొంత మాటల్లో రాయండి.

**ఆ) కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో జవాబులు రాయండి.**

1. సిరిమానోత్సవం జాతర గురించి రాయండి?
2. 'మత సామరస్యానికి ప్రతీక రొట్టెల పండుగ' ఎందుకో రాయండి?
3. సంస్కృతి సంప్రదాయాలను మన వారసత్వ సంపదగా తరువాతి తరానికి ఎలా అందించాలో తెలియ చేయండి?


www.apteachers.in

# పద విజ్ఞానం

**అ**

అంచిత - గౌరవింపదగిన
అకస్మాత్తు - ఉన్నట్టుండి
అక్కు - రొమ్ము , గుండె
అణువు - స్వల్పం
అదృశ్యం - కనిపించనిది
అప్ప - తండ్రి
అపేక్ష - కోరిక
అభివాదం - నమస్కారం
అభ్యంతరం - ఆటంకం
అవని - భూమి
అక్షరం - నశింపు లేనిది

**ఆ**

ఆచారం - నడవడి, ఆచరణ
ఆనవాయితీ - ఆచారం, సంప్రదాయం
ఆశ్రయం - ఆధారం

**ఇ**

ఇల - నేల
ఇలవేల్పు - కులదైవం

**ఋ**

ఋణం - అప్పు

**ఔ**

ఔదల - తల, శిరస్సు

**క**

కంబళి - గొంగళి
కనకం - బంగారం
కనుమ - కొండల సందు
కరము - చెయ్యి
కల - స్వప్నం
కవాతు - కసరత్తు
కశ్మలం - మలినం, మురికి
కుదుటపడు - స్థిమితపడు, తేరుకొను
కురులు - వెంట్రుకలు, జుట్టు, ముంగురులు
క్షమా - ఓర్పు, సహనం

**ఖ**

ఖననం - పాతి పెట్టడం, తవ్వడం

**గ**

గద్దించు - అరచు, మందలించు
గవాక్షం - కిటికి

**ఘ**

ఘటము - కుండ

**చ**

చరణం - పాదం
చారలు - గీతలు
చెలగి - ప్రకాశించి
చేష్ట - పని, ప్రవర్తన

**జ**

జడలగము - వెంట్రుకల అల్లిక

**త**

తహతహ - ఆసక్తి, పోరాటం
తావు - స్థానం, చోటు
తూగు - ఊగు

**ద**

దర్పణం - అద్దం
దుష్టుడు - చెడ్డవాడు
దోహదం - తోడ్పాటు, సహకారం
ధారణ - జ్ఞాపకశక్తి



www.apteachers.in

## న

నిట్టూరుపు - దీర్ఘశ్వాస

నిద్దము - నునుపు, చక్కదనం

నెపము - కారణం

## ప

పంకిలం - బురద గలది

పరిచర్య - పూజ, ఆరాధన, సేవ

పాయక - విడువక

పారాడు - పిల్లలు ప్రాకు

పాశం - బంధం

పృథివి - భూమి

పైడి - బంగారం

ప్రదక్షిణం - ఎడమ నుంచి కుడి వైపుకు గుండ్రంగా తిరుగుట

ప్రలోభం - లోబరుచుకోవడానికి వేసే వల

## బ

బలుపు - బలము, పుష్టి

బాకు - కత్తి

బాహ్యము - బయట, వెలుపల

బుధులు - పండితులు

బొద్దు - లావైన, హస్తాభరణవిశేషం

## భ

భంగం - ఆటంకం

భంగిమ - తీరు, అంగ విన్యాసం

భవము - పుట్టుక

భ్రష్టుడు - చెడినవాడు

## మ

మలినం - మురికైనది

మహత్తు - గొప్పతనం

మార్జనం - తుడుచుట, తోమడం

మిళితం - కూడుకొనిన, కలసిన

ముచ్చట - కోరిక, సంభాషణం

ముప్పు - ఆపద

మైత్రి - స్నేహం

మొక్కు - నమస్కరించు

మొరవంక - వంకరైన

మోహం - కోరిక, ఆశ

## య

యశము - కీర్తి

## ర

రూఢి - ప్రసిద్ధి, నిశ్చయం

రిక్కించు - నిక్కపొడుచు

## ల

లేపనం - పూత, అలకడం

## వ

వాణి - మాట, పలుకు, సరస్వతి

విశ్వాసం - నమ్మకం, శ్రద్ధ

విస్తరించు - వ్యాపింప చేయు, వివరించు

వైరము - శత్రుత్వం

వృద్ధులు - పెద్దవారు

## శ

శయనం - నిద్ర

శరము - బాణం

శ్రేయస్సు - శుభం

## స

సంకోచము - సంశయం

సంసృతి - సంసారం

సాక్ష్యం - ఋజువు, ప్రత్యక్షంగా చూసింది

సుతులు - కొడుకులు

## హ

హాని - కీడు

హీనం - చెడు



www.apteachers.in

| పర్యాయపదాలు | | | పర్వతం | - | శైలము, గిరి |
|---|---|---|---|---|---|
| అద్దం | - | దర్పణం, ముకురం | పాదం | - | అడుగు, కాలు |
| అమ్మ | - | తల్లి, జనని | భూషణం | - | నగ, అలంకారం |
| అపేక్ష | - | కోరిక, కాంక్ష | మైత్రి | - | స్నేహం, చెలిమి |
| అవని | - | భూమి, పుడమి | మేను | - | శరీరము, కాయం |
| ఇల | - | భూమి, వసుధ | రాజు | - | భూపాలుడు, నరేంద్రుడు |
| ఆశ్రయం | - | ఊత, ఆధారం | రాత్రి | - | నిశ, యామిని |
| కత్తి | - | కరవాలం, ఖడ్గం | వైరం | - | పగ, విరోధం |
| కనకం. | - | బంగారం, పైడి | శరము | - | బాణం, అంబువు |
| కన్ను | - | నేత్రం, దృష్టి | శిశువు | - | బిడ్డ, చంటిపాప |
| చేయి | - | కరం, హస్తం | శౌరి | - | శ్రీహరి, విష్ణువు |
| నిద్ర | - | శయనం, సుప్తి | సిరి | - | సంపద, ధనం |
| నెపము | - | మిష, వంక | సుతుడు | - | కుమారుడు, కొడుకు |

## లేపాక్షి బసవయ్య లేచి రావయ్య....

– అడవి బాపిరాజు

**లేపాక్షి బసవయ్య లేచి రావయ్య**
**కైలాస శిఖరిలా కదలిరావయ్య!**
**హుంకరించిన దెసలు ఊగిపోయేను**
**ఖురముతో దువ్వితే కులగిరులె వణికేను ॥లేపాక్షి॥**

**ఆకాశగంగకై అర్రెత్తి చూస్తేను**
**పొంగేటి పాల్కడలి గంగడోలాడేను ॥లేపాక్షి॥**

**నంది పర్వతజాత నవపినాకిని జలము**
**నీ స్నాన సంస్పర్శ నిలువునా పులకించె ॥లేపాక్షి॥**

**వంగోలు భూమిలో పెనుగొండ సీమలో**
**వీ వంశ మీనాడు నిలిచింది గర్వాన ॥లేపాక్షి॥**

'మన విశిష్ట ఉత్సవాలు' ఉపవాచకంలో 'లేపాక్షి ఉత్సవాలు' పాఠం ఉంది. అందులో 'లేపాక్షి బసవయ్య లేచిరావయ్య...' గేయం ప్రస్తావన వచ్చింది. ఇప్పుడు విద్యార్థుల కోసం పూర్తి గేయం.



www.apteachers.in